# ఏపీకి ఇక సొంత ట్రావెల్ మార్ట్

**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త**

ఏపీలో ఇకపై సొంత ట్రావెల్ మార్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అజయ్ జ్కెన్ తెలిపారు. ఏపీ పర్యాటక శాఖ ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఫోరం (ఏపీటీఎఫ్) సంయుక్తంగారాయ్‌పూర్‌లో ఆదివారం రెండో రోడ్ షో నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏపీ పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జ్కెన్ ఛత్తీస్‌గఢ్ పర్యాటక బోర్డు మేనేజింగ్ డ్కెరెక్టర్ వివేక్ ఆచార్య విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా అజయ్ జ్కెన్ మాట్లాడుతూ ఏపీటూరిజం శాఖలో త్వరలో ఓ ట్రావెల్ మార్ట్ నిర్వహిస్తుందని ప్రకటించారు. అనంతరం సమగ్ర ఆంధ్రప్రదేశ్ పర్యటకంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. హబ్, స్పోక్ మెఆడల్ సర్క్యూట్ మెఆడల్‌తో గమ్యస్థాన అభివృద్ధి యాంకర్ హబ్‌లు థీమాటిక్ సర్క్యూట్ ల్ని అభివృద్ధి చేస్తామన్నారు. అంతే కాకుండా మూడు ప్రధాన ఎకో సిస్టమ్ అప్‌గ్రేడ్ విస్తరణపైనా ఆయన మాట్లాడారు. పర్యటకాభివృద్ధి కోసం చేపట్టిన ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు ట్రేడ్ ఫెయిర్‌లు రోడ్ షోలు, సమావేశాల కోసం వివరించారు. ఏపీ టూరిజం పాలసీ 2025%×%29 పాలసీ ఇనిషియేటివ్ కోసం మాట్లాడారు. ఇదిలా ఉంటే ఏపీ నుంచి 20 ప్రముఖ హొటళ్ళ, రాయ్‌పూర్ నుంచి 50కి పైగా ట్రావెల్ పోర్టనర్లు హాజరైమాట్లాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కార్యదర్శి పవన్ కార్తీక్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కె విజయ్ మెఆహన్ అధ్యక్షత వహించారు. బౌద్ధ , గిరిజన ప్రయాణాలతో పాటు ఉమ్మడి ప్రయాణాలపై ఈ రెండు రాష్ట్రాలూ ఎలా పని చేయాలో తెలిపారు. ఏపీటీఎఫ్ కార్యదర్శి జ్కెదీప్ బిశ్వాస్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీ టూరిజం ఫోరం సభ్యులు అజయ్ జ్కెన్ , వివేక్ ఆచార్య, చిట్టా అధ్యక్షులు కపిల్ జ్కెన్, రితేష్ ముంద్రా, జస్ప్రీత్ భాటియాలను కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈరోడ్‌షో ఛత్తీస్‌గడ్, ఏపీ మధ్య పర్యాటక రంగంలో ఆసక్తికి పెంచిందని మరింత బలమైన పర్యాటక సంబంధాన్ని పెంపోందిస్తోందని వక్తలు తెలిపారు. ఇదిలా ఉంటే ఏపీలో సొంత ట్రావెల్ మార్&ట ప్రారంభిస్తే పర్యాటక పరిశ్రమను తదుపరి స్థాయికి తీసుకెళ్లడం గ్యారంటీ అని అన్నారు.

# పెందుర్తిలో భూ అక్రమాణాన్ని అడ్డుకుంటాం

## మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త**

పెందుర్తి నియెఆజకవర్గం లో భూ అక్రమణల్ని అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు స్పష్టం చేశారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ 97వ వార్డు చినముషిడివాడ సర్వే నెంబర్ 113 ప్రభుత్వస్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని అగ్రహం వ్యక్త చేశారు. ఆ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 9నెలలు కాగా ఇంతవరకు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్ని అమలు చేయలేదు కానీ ప్రభుత్వ భూములన్ని మాత్రం కబ్జా చేస్తున్నారని , ఆపధకం మాత్రం పక్కాగా అమలవుతుందని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో సర్వే నెంబర్ 113 లో అక్రమాల్ని తొలగించి ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు జూడా ఏర్పాటు చేయించాని గుర్తు చేశారు ఇప్పుడదే సర్వే నంబర్ లో కూటమి నాయకుల అండతో ఒక వ్యక్తి ఏకంగా కళ్యాణ మండపం నిర్మించేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ నిర్మాణంపై రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో 97వ వార్డు వైసీపీ అధ్యక్షుడు మెంటి మహేష్, నారాయణరెడ్డి, మహేష్ , రజినీ, డీఎన్ మూర్తి, రఘు పట్నాయక్, వైసీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అధికారులైన నాయకులైన ప్రజల కోసం పనిచేయాలి.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



**ఎలమంచిలి, మార్చ్ 23, ప్రభాతవార్త:**

నియోజకవర్గ అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చాలా పవర్ఫుల్ అనే కాన్సెప్ట్ తోనే అధికారులు నాయకులు పనిచేయాలని అన్నారు. నేను ఏ రోజైతే ప్రజల కోసం పనిచేయలేదు అని అనుకుంటారు ఆరోజే డిజైన్ చేసి వెళ్ళిపోతా ప్రజల కోసమే పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ పార్టీలతో సంబంధం లేకుండా పనిచేయాలని అన్నారు. గ్రామాలలో పంచాయతీల అభివృద్ధిపై నాయకులు అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధి అందరూ సూపర్ సర్పంచ్ అనిపించుకోవాలని అనుకుంటే నాతో కలిసి పని చేయండి అని అన్నారు. నేను సీన్ సెట్ గా పని చేస్తానని అధికారులు నాయకులు కూడా పనిచేయాలని మనం ప్రజలకు సేవకులు అని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అన్నారు. ఈనెల 31 వ తారీఖున అచ్చుతాపురం జంక్షన్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ పాల్గొనబోతున్నారని కాబట్టి సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

# గ్రీన్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

## సామాజిక సేవా కార్యకర్త విజయ్





**అనకాపల్లి, మార్చి 23, ప్రభాత వార్త :**

వేసవిలో పక్షుల దాహార్తిని తీర్చడం, వాటికి ఆహారం అందించడం, సంరక్షణ బాధ్యతలు చేపట్టిన గ్రీన్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం అని సామాజిక సేవా కార్యకర్త, ఎంపీ సీఎం రమేష్ వ్యక్తిగత కార్యదర్శి విజయ్ నాయుడు అన్నారు. ఆదివారం శ్రీ భోగి లింగేశ్వర ఆలయం, శ్రీ సూర్య నారాయణ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో గ్రీన్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తీవ్రంగా ఉన్న వేసవి దృష్ట్యా పక్షులకు దాన్యపు కుంచెలు, మట్టి పాత్రలలో తాగునీరు, పక్షులకు గూళ్లు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన భూమి ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ వేసవిలో ప్రతి ఒక్కరూ పక్షుల సంరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని విజయ్ కోరారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్ కొణతాల ఫణి భూషన్ శ్రీధర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2వ ఆదివారం రోజు పట్టణంలోని పార్కులలో పక్షులకు గూళ్లు ఏర్పాటు చేసి ధాన్యపు కుంచె లు, మట్టి పాత్రలలో నీరు ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగి లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, శ్రీ సూర్య నారాయణ, సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళీ, ఆర్ అనిత, బీఎస్ఎంకె జోగినాయుడు, పెంటకోట ఉమా మహేశ్వరరావు, యల్లపు సూరి అప్పారావు, వంకాయల ఈశ్వరరావు, పేరూరి చిన్ని స్వామి, ఎన్ సత్తిబాబు, బేతాళం శేషసాయి, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు కరువైన ఆదరణ

(7వ పేజీ నుంచి తరువాయి)

ఈ మ్యాచ్ నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ఇక అనధికార పాసులు మంజూరు చేశారనేఅభియోగాలు కూడా వస్తున్నాయి. కొన్ని టిక్కెట్లు విఐపి లకు సెలబ్రెటీలకు ఇవ్వడం షరా మామూలే.ఇలా ఉంటే పోలీస్ ఉన్నతాధికారుల రికమండేషన్ తో చాలామంది కాంప్లిమెంటరీ పాసులను కూడా సంపాదించడం జరుగుతుంది.క్రికెట్ అభిమానులు కూడా పెద్దగా మ్యాచ్లను వీక్షించేందుకు ఆసక్తి చూపడం లేదన్నదివాస్తవం.ఎలాగైనా మ్యాచ్ లకు గ్రౌండ్ ఫుల్ చేయాలన్న ఆలోచనతో ఇష్టానుసారంగా మ్యాచ్ టికెట్లను పలువురు అధికారులు తమకు తెలిసిన వారికి అందజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ ఈ నెలలో విశాఖ వేదికగా జరగనున్న రెండు ఐపిఎల్ మ్యాచ్లకు మాత్రం క్రికెట్ అభిమానుల నుంచి స్పందన అంతంత మాత్రమే ఉంది. ఆన్లైన్లో ఉన్న టికెట్లను ఎవరు కొనుగోలు చేయడం లేదు. వందల కొద్ది టిక్కెట్లు అలానే ఖాళీగా ఉన్నాయి. విశాఖలో జరగనున్న మ్యాచ్లకు సంబంధించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పెద్దగా ప్రచారం చేయకపోవడం గమనార్హం. ఈ కారణంగా పెద్దగా ఎవరికి కూడా ఈ మ్యాచ్ ల గురించి తెలియకుండా ఉంది. క్రికెట్ అభిమానులు రోజుల తరబడి మ్యాచుల కోసం నిరీక్షించడం జరుగుతుంది. కానీ విశాఖలో అందుకు విరుద్ధంగా ఉంది. ఇక్కడ మాత్రం ఐపీఎల్ మ్యాచ్లకు సంబంధించి ప్రచారం పెద్దగా జరగడం లేదు. విశాఖలో చాలా మందికి ఈ మ్యాచులకు సంబంధించి ఎవరికి తెలియదంటే అతిశయోక్తి కాదు. ఇదిలా ఉండగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మీడియాపై కూడా పక్షపాత ధోరణి అవలంబిస్తుంది. క్రికెట్ మ్యాచ్ కవరేజ్ పాసులను తమకు నచ్చిన వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది. ఇదే విషయమై గత కొద్దిరోజులుగా మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తమక నచ్చిన మీడియా ప్రతినిధులకు మాత్రమే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండటంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

# వైసీపీని ఖాళీ చేయడం కూటమి లక్ష్యం..

(7వ పేజీ నుంచి తరువాయి)

అడుగుతున్నారు. జగన్ వైఖరి రెండు నాలుకలధోరణికి నిదర్శనమన్నారు. జగన్‌కు మరోసారి అధికారం అంటే ఆంధ్రా అభివృద్ధికి విఘాతం అనేది బీజెపీ స్పష్టమైన అభిప్రాయం అన్నారు. వైజాగ్ కేపిటల్ అని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు కానీ, 500కోట్ల తో ప్యాలస్ కట్టుకున్నారన్నారు. ఆయనకు మళ్ళీ అధికారం కోరే హక్కు లేదు. నాయకులు వల్లే స్టీల్ ప్లాంట్ నష్టపోయింది. ఉద్యమం వల్ల నష్టం చేస్తున్నారు. అక్కడ పోరాటం చేస్తున్న వాళ్ళు ఎక్కడ నుంచి వచ్చారు...?మీ ఆస్తులు ఎంత, ఎక్కడ నుంచి వచ్చాయి అని ప్రశ్నించారు. త్వరలో ఒక రూట్ మ్యాప్ ఉంటుంది. అది బహిర్గతంగా కనిపించదు.అది బహిర్గతంగా కనిపించదు. ఇప్పుడు రాష్ట్రంలో విస్తృతమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. అసెంబ్లీకి వెళ్లను అనే వ్యక్తా ఆంధ్ర ప్రజలకి కావాల్సింది అని బీజేపీనుంచి సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ నష్ట పోవడానికి ప్రధాన కారణం కాఇర్మక సంఘాల నాయకులు ఎక్కడ నుంచి వచ్చారు. పట్టించే ప్రయత్నాలు చేస్తున్నరన్నారు. సవాల్ చేస్తున్న కార్మిక సంఘాలకి రాజకీయాలు చేయకుండా కష్టపడి లాభాల్లోకి తీసుకోవాలో ప్రధానపి నరేంద్ర మెఆడీకి స్పష్టంగా తెలుసు వికసిత భారత్ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో కూటమి ముందుకు వెళుతుందని సోము వీర్రాజు తెలిపారు.

# దేశాభివృద్ధిలో కళాకారులది సుస్థిర స్థానం

**16 మందికి కళాప్రవీణ అవార్డులు ప్రధానం - సీపీ శంకబ్రత బాగ్చి చేతులు మీదుగా పురస్కారాలు ప్రదానం**







**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాత వార్త :**

దేశాభివృద్ధిలో, సమాజాభివృద్ధిలో కూడా కళాకారులదే సుస్థిర స్థానమని విశాఖ నగరపోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రతబాగ్చి అన్నారు. ఆదివారం రాత్రి రైల్వే న్యూకాలనీలో ఉన్న సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 16 మంది ప్రముఖ కళాకారులకు కళాప్రవీణ 2025 అవార్డులను సీపీ చేతులు మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బాగ్చి మాట్లాడుతూ కళాకారులు అనేక రూపాల్లో ప్రజలకు వినోదం కలిగించడంతో పాటు ఆయా ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపైన అవగాహన కల్పిస్తున్నారని వారందరూ అభినందనీయులన్నారు. ఇక విశాఖలో అనేక మంది ప్రముఖ కళాకారులున్నారని ఈ రోజు అందులో ప్రావీణ్యం కలిగిన వారిని సత్కరించడం సంతోషించదగ్గ విషయమన్నారు. గౌరవ అతిధిగా హాజరైన కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పలువురు కళాకారులకు ప్రతీ ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు చెప్పారు. కళాకారులకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు శ్రీనుబాబు చెప్పారు. ఇక కళాకారులకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని, అలాగే ఉత్తరాంధ్ర కళాకారులకు పుట్టినిల్లు అని వీరిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్ మాట్లాడుతూ ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈ ఏడాది కళాకారులకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అలాగే ఉపకార సంస్థ చారిటబుల్ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు కళాకారులకు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. సంస్థ గౌరవ సలహాదారు ఆర్.నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిది బి.కె.రామేశ్వరి, కళాకారుల సంఘం ప్రతనిధులు యాదగుమార్, శివజ్యోతి, కన్నం రమణరావు, ధనుంజయ్, మనోహర్ ప్రసాద్ తదితరులంతా పాల్గొన్నారు. కళియుగ అర్జునిడిగా బిరుదు పొందిన కురిటి సత్యం నాయుడుతో పాటు వివిధ రంగాలకు చెందిన 16 మంది కళాకారులను అత్యంత ఘనంగా సత్కరించి అవార్డులందజేశారు. తొలుత స్కూల్ ఆఫ్ దియేటర్స్ ఆర్ట్స్ తో పాటు సాయిబృందం, ఇతర చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

# హోంమంత్రి అనిత జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు..!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరం కావడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున జన్మదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడానికి ఘనంగా ఏర్పాటు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రం మొదలుకొని కోటవురట్ల మండలం వరకు శుభాకాంక్షలు హెూర్డింగ్లతో నింపేశారు. ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గానికి సుమారు 50 సంవత్సరాలుగా దక్కని మంత్రి పదవి అనితమ్మకి దక్కడంతో మరింత సంతోషంతో జన్మదిన వేడుకలు జరపాలని ఆలోచనతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ,పలుచోట్ల పేదలకు వస్త్రాలు పంపిణీ ,అన్నదాన సమారాధన కార్యక్రమాలు, ఆసుపత్రిలో రోగులకు పరామర్శ లతోపాటు పలు కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. గత 15 రోజులుగా మెగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వందలాది జట్లు పాల్గొన్నాయి. ఆదివారం చివరి రోజు ఫైనల్ మ్యాచ్ కావడంతో నేరుగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని వీక్షించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఉదయం ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ జన్మ దినోత్సవ కార్యక్రమాలు జయప్రదం చేయాలని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు ),ఉత్తమ సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు తదితరులు పిలుపునిచ్చారు.

# బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

## భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాత వార్త :**

రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరించడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా బీచ్ లో సౌకర్యాలు లేకపోవడంతో గుర్తింపును తాత్కాలికంగా నిలిపి వేసిన విషయం విదితమే. దేశంలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు గల 10 బీచ్ లలో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు రుషికొండ బీచ్ ను సందర్శిస్తున్నారని చెప్పారు. దేశ, విదేశాల నుంచి వారాంతాల్లో 70 వేల మందికి పైగా పర్యాటకులు వస్తున్నారని, మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ సంఖ్యను పెంచుతామని ఆయన వివరించారు. 15 రోజుల క్రితం తాను బీచ్ ను స్వయంగా సందర్శించి ప్రమాణాలను మెరుగు పరచడానికి పలు సూచనలు చేశానని తెలియజేశారు. బీచ్ లో శుభ్రత, నీటి నాణ్యత, పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాల్లో బ్లూ ఫ్లాగ్ నిర్వాహకుల అభ్యంతరాలను యుద్ధ ప్రాతిపదికన సరి చేశామని పేర్కొన్నారు. సోమవారం బ్లూ ఫ్లాగ్ ఎగుర వేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వం బీచ్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

# భువనేశ్వర్‌లో ఆంధ్రప్రదేశ్ హోటల్స్ రోడ్‌షో

**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాత వార్త**

: ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఫోరం భువనేశ్వర్‌లో తమ మొదటి రోడ్ షోను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'హిస్ ఎక్సలెన్సీ', ఒడిశా గవర్నర్ డాక్టర్ కె. హరి బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి 20 ప్రముఖ హొటళ్ళ మరియు ఒరిస్సా నుండి 60 కి పైగా ట్రావెల్ పార్టనర్లు మొట్టమొదటి బీ 2 బీ సమావేశాలు, నెట్‌వర్కింగ్ సెషన్‌లలో పాల్గొన్నారు. ఏపీ పర్యాటక శాఖ నుండి వేమన సమగ్ర రాష్ట్ర ప్రదర్శనను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హరి బాబు ఏపీ లోని ప్రసిద్ధ దేవాలయాలు, బీచ్‌లు, క్రూయిజ్ టెర్మినల్, అరకు కాఫీ, ఆంధ్ర కాశ్మీర్‌లోని లంబసింగి, గిరిజన పర్యాటక హార్స్లీ హిల్స్ గురించి మాట్లాడారు. విశాఖపట్నం, భువనేశ్వర్ మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ లేదని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ఆంధ్ర, ఒడిశా మధ్య ప్రాంతీయ పర్యాటక అభివృద్ధిపై కూడా నొక్కి చెప్పారు. ఈ ఉపయోగకరమైన పర్యాటక ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఫోరమ్‌ను కూడా ఆయన ప్రశంసించారు. ఈ సమావేశానికి ఏపీటీఎఫ్ కార్యదర్శి పవన్ కార్తీక్ అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు కె విజయ్ మోహన్ స్వాగత ప్రసంగం చేశారు. బౌద్ధ మరియు గిరిజన ప్రయాణాలపై రెండు రాష్ట్రాలు ఉమ్మడి ప్రయాణాలపై ఎలా పని చేయాలో మరియు ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య బలమైన పర్యాటక సంబంధాలను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. జైదీప్ బిశ్వాస్ కృతజ్ఞతలు తెలుపుతూ రోడ్ షో విజయం ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య పర్యాటక రంగంపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరం సభ్యులు ఒడిశా గవర్నర్ కె హరిబాబు, ఈకెటీటీఏ అధ్యక్షుడు దేబాషిష్ మిశ్రా, ఒడిశా చాప్టర్ ఐఏటీవో చైర్మన్ గగన్, ఈకెటీటీఏ ఈసీ సభ్యుడు అమర్ కుమార్ సాహులను కూడా సత్కరించారు.

# అనిత క్రికెట్ టోర్నమెంట్‌లో రాజయ్యపేట జట్టు ఘన విజయం..!

## రన్నర్స్ గా పాయకరావుపేట టీమ్.!



**(నక్కపల్లి ,ప్రభాతవార్త )**

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో మండలంలోని హెటిరో క్రీడ మైదానంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం జరిగిన చివరి మ్యాచ్లో రాజయ్యపేట నూకతాత టీమ్ విన్నర్ గా ,పాయకరావుపేట క్రికెట్ లవర్స్ జట్టు రన్నర్ గా నిలిచాయి. రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత చివరి రోజు మ్యాచ్ కు హాజరై మొదటిగా బ్యాటింగ్ చేసి అటు క్రీడాకారులలోని ఇట్టి పార్టీ కార్యకర్తలు నాయకుల్లో సంతోషం నింపారు. ఈ క్రీడా మైదానంలో 12 రోజులుగా జరిగిన ఈ క్రికెట్ టోర్నీలో నియోజవర్గ నలుమూలల నుంచి 50 జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. పాయకరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 750 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు,ద్వితీయ బహుమతి యాభై వేల రూపాయలు బహుమతులుగా ముందే ప్రకటించారు. ఈ మేరకు సోమవారం జన్మ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి అనితమ్మ చేతుల మీదగా విజేతలు ఆ బహుమతులను అందుకోనున్నారు. బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ గా బూషన్ ,బెస్ట్ బౌలర్ గా-పైడిరాజు అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరిస్ కూడా పైడిరాజు కైవసం చేసుకున్నారు.విజేతలకు హెూం మంత్రి అనిత అభినందనలు తెలిపారు. క్రీడాకారుల్లో ఉత్తేజం నింపేందుకే ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని, ఇటువంటి స్పందన వస్తుందనే అనుకోలేదని మంత్రి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఇటువంటి మంచి క్రీడాకారులు ఉన్నందుకు సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇంకా రాణించాలని పిలుపునిచ్చారు. మంత్రితోపాటు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరి రవి వర్మ ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు, విలియం కేరి, గోసల చిన్న తాతారావు తదితరులు ఉన్నారు.

# రోడ్డు వేశారు... కల్వర్టు మరిచారు..!

## వినియోగంలోనికి రాని సిసి రోడ్డుతో గ్రామస్తులకు అసౌకర్యం

**కొయ్యూరు మార్చి 23 ప్రభాతవార్త**



ఎన్నో అభ్యర్థనల మేర ఎట్టకేలకు నిర్మించిన సీసీ రోడ్డు, కేవలం మధ్యలో కల్వర్ట్ వేయక నెలల తరబడి వినియోగంలోనికి రాలేదని మండలంలోని మర్రివాడ పంచాయతీ, పిడతమామిడి గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి గుడ్లపల్లి వెళ్లే తారు రోడ్డు నుండి సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులంతా ఎన్నో అభ్యర్థనలు, విన్నపాలు పెట్టుకున్న నేపథ్యంలో గత ప్రభుత్వహయాంలో సర్పంచ్ మాదల సత్యవతి ఈ లింకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అటుపై ఎన్నో నెలలు అనివార్య కారణాలతో సిసి రోడ్డు నిర్మాణం జరగలేదు. మరలా గ్రామస్తులు విన్నపం మేరకు ఎంపీపీ బడుగు రమేష్ బాబు తీసుకున్న చొరవతో గత నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అయితే మధ్యలో కల్వర్టు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఈ రోడ్డు నిర్మించి కూడా వినియోగంలోకి రాక గ్రామస్తులు అసౌకర్యం చవిచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని ప్రాధేయ పడుతున్నారు.



అనిత క్రికెట్ టోర్నమెంట్‌లో రాజయ్యపేట జట్టు ఘన విజయం..!
రన్నర్స్ గా పాయకరావుపేట టీమ్.!
వార్త 6లో..






## భువనేశ్వర్‌లో ఆంధ్రప్రదేశ్ హొటల్స్ రోడ్ షో
6 లో



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

సోమవారం 24 మార్చి 2025


# ఐపీఎల్ మ్యాచ్‌లకు కరువైన ఆదరణ

- క్రికెట్ ప్రియులలో కనిపించని హడావుడి ఆన్లైన్లో వందల కొలది టిక్కెట్లు ఖాళీ
- ఆఫ్లైన్ టిక్కెట్లు లేక అభిమానుల నిరాశ
- వెయ్యి రూపాయల టిక్కెట్ల వ్యవహారంలో గోల్ మాల్..!
- ఇష్టం వచ్చినవారికి అనధికార పాసుల మంజూరు ?
- వివాదాలతో ఏ సి ఏ కాలక్షేపం




విశాఖపట్నం మార్చి23 ప్రభాత వార్త

విశాఖ వేదికగా జరుగుతున్న ఐపిఎల్మ్యాచ్ లకు ప్రజల నుంచి ఆదరణ కరువైంది.ఎప్పుడు, ఎన్నడు లేని విధంగా ఈ మ్యాచ్ లు తిలకించేందుకు క్రికెట్అభిమానులు అంతగా ఆసక్తి చూపించడం లేదు. విశాఖలో ఎప్పుడు మ్యాచ్ లు టికెట్లుముందుగానే అమ్ముడుపోయేవి. అటు ఆన్లైన్లో కానీ, ఆఫ్లైన్లో కానీ టికెట్లు ఎవరికీ దొరికేవి కాదు. అటువంటిది ఈ నెలలో జరగనున్న రెండు ఐపిఎల్ మ్యాచ్ లకు మాత్రంఆన్లైన్లో టికెట్లు వందలాదిగా ఖాళీగా కనిపిస్తున్నాయి. టిక్కెట్లను కొనుగోలు చేసేందుకు ఎవరుకూడా ముందుకు రావడం లేదు. ఇలాజరగడంఇది విశాఖ క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా అని చెప్పుకోవచ్చు. దీనికి మ్యాచ్ నిర్వహకుల వ్యవహార శైలి కూడా కారణమని చెప్పవచ్చు. ప్రస్తుతం మ్యాచ్ టిక్కెట్ల కోసం ఎవరుకూడా ఇదివరకట్లాగా ముందుకు రావడం లేదు. కనబరచడం లేదు. కొత్త అసోసియేషన్ వచ్చినప్పటి నుంచి పరిస్థితులలో మార్పు రావడం జరిగింది. నిర్వాహకుల దుందుడుకు వ్యవహారశైలి కారణంగా మ్యాచ్ ల నిర్వహణపై నీలి నీడలు అలుముకుంటున్నాయి... ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) వ్యవహార శైలి పలు విమర్శలకుతావిస్తోంది. ఏసీఏ ప్రతినిధులు తీసుకుంటున్న నిర్ణయాలు విశాఖ ప్రతిష్టను మంటగల్పుతున్నాయనే విమర్శలువచ్చిపడుతున్నాయి. ఈనెల 24 అలాగే 30 తేదీలలో క్రికెట్ స్టేడియం వేదికగా జరగనున్న ఐపిఎల్ మ్యాచ్లకుఇబ్బందికర పరిస్థితులు ఎదురుకానున్నాయి.మ్యాచ్ ల నిర్వహణ దగ్గర కావడంతో మ్యాచ్లకు సంబంధించి ఎటువంటి ప్రచారంచేయకపోవడం తో ప్రజల నుంచి ఆదరణ కరువైంది.వందలకొద్ది టిక్కెట్లు ఆన్లైన్లో ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇకవెయ్యి రూపాయల టిక్కెట్లు కోసం అయితే చెప్పనవసరం లేదు.ఈ టిక్కెట్లు కూడా ఎవరికీ అందుబాటులో లేవు.దీనికి తోడు పెరిగిన టిక్కెట్ల ధరలు కూడా

తరువాయి 6లో..







## హోంమంత్రి అనిత జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు..!

6 లో





## బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

భీమిలి ఎమ్మెల్యే గంటా

- వార్త 6లో..




## వైసీపీని ఖాళీ చేయడం కూటమి లక్ష్యం..

జగన్‌కు మరోసారి అధికారం అంటే
ఆంధ్రా అభివృద్ధి కి విఘాతమే
వచ్చేఎన్నికల్లో వైసీపీకి 20శాతం ఓట్లు రావడం కష్టం
విశాఖలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు
బీజేపీ లో చేరిన వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు



విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైసీపీ పైన ఆయన విరుచుకుపడ్డారు. కూటమి లక్ష్యం వైసీపీ ని ఖాళీ చేయడం వచ్చే ఎన్నికల్లో వైసీపీ కి 20శాతంఓట్లు రాకుండా చేయడమే లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమక్షంలో పలువురు వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు 150మందికి పైగా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ 60అసెంబ్లీ సీట్లు వచ్చినప్పుడు సభకు వెళ్ళలేదు ఇప్పుడు ప్రజలు ఇవ్వకపోతే ప్రతిపక్ష అర్హత కావాలని

తరువాయి 6లో..






## లారీ మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో ఐదుగురుకు బలమైన గాయాలు

వి.మాడుగుల, మార్చి 23, ప్రభాతవార్త



లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో మూడు ద్విచక్ర వాహనాలను గుద్దడంతో అయిదుగురు గాయాల పాలయ్యారు. మాడుగుల పోలీసు ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం ఘాటి రోడ్డు నుండి గాదిరాయి వెళ్లే రహదారిపై గాదిరాయి గ్రామం వద్ద ట్రాలీ లారీ ఏపీ 31 టిహెచ్ 2469 డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యం వాహనాన్ని నడిపిన కారణంగా ఎదురుగా వస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొనడంతో ఐదుగురు వ్యక్తులకు బలమైన గాయాలు అయినట్లు మాడుగుల పోలీస్ ఎస్ఐ నారాయణరావు తెలిపారు. గాయపడిన వారిలో కాకర కొండబాబు, చెట్టుపల్లి గ్రామం, చీడికడ మండలం, కాకర కొండమ్మ, చెట్టుపల్లి గ్రామం, చీడికడ మండలం, ఇల్లపు పల్లవి, లక్ష్మీపురం గ్రామం, చోడవరం మండలం, మాదసి ఎర్నాయుడు, గొట్టివాడ అగ్రహారం గ్రామం, వి..మాడుగుల మండలం, పల్ల అప్పారావు, గొట్టివాడ అగ్రహారం గ్రామం, వి. మాడుగుల మండలం. వీరికి బలమైన గాయాలు కావడంతో క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. సంఘటనలో గాయపడిన వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మాడుగుల పోలీస్ ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## ప్రఖ్యాతిగాంచిన ఇలవేల్పు కోరికలు తీర్చే కల్పవల్లి నూకాలమ్మ మొదటి జాగారం

నర్సీపట్నం,మార్చి 23,ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి మొదటి జాగారం నర్సీపట్నం వేలమ వీధిలో గల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాత ఇంటి వద్ద నుండి కోలాటం ఆటలతో, కాంగో డప్పులతో భక్తిపూర్వకంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి, తమయుడు చింతకాయల రాజేష్, వారి సతీమణి దివ్య శ్రీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తుల నినాదాలతో ఉత్సాహభరితంగా సాగిన జాగారం అయ్యన్నపాత్రుడు పాత ఇంటి వద్ద నుండి ప్రారంభమై చాకలి వీధి, 5 రోడ్ల జంక్షన్ మీదుగా ధనవి రెడ్డి వీధి మీదుగా తెల్లవారి మూడు గంటల వరకు సాగనుంది. జాగారం సందర్భంగా కోలాటం ఆటలు ఉత్సాహాన్ని నింపాయి. అమ్మవారి జాగారంలో భక్తులు నీలబిందులతో స్వాగతం పలికారు. ఈ ఉత్సవంలో నూకాంబిక ఆలయం ఉత్సవ కమిటీ చైర్మన్ కొరప్రోలు శీను, కమిటీ సభ్యులు, టిడిపి కౌన్సిలర్లు, జనసేన నాయకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దలకు పరీక్షలు.. కేంద్రాలను పరిశీలించిన ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి,మార్చి 23,ప్రభాతవార్త



మండలంలో ఉల్లాస్ పథకంలో భాగంగా మూడు నెలల పాటు అంగనవాడి కేంద్రాల్లో అక్షరాలు నేర్చుకున్న పెద్దలకు జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ప్రతి పంచాయతీ నందు 10 మంది నిరక్షరాస్యలను గుర్తించి 3నెలలు పాటు గ్రామంలో ఎంపిక చేసిన వాలంటీర్ టీచర్ (స్వచ్ఛందముగా) చదువు నేర్పించిన విషయం తెలిసినదే.! ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా అక్షరాలు నేర్చుకున్న వారికి ఎంతవరకు నేర్చుకున్నారు ఎంతవరకు చదివారని దాని విషయంపై పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు నక్కపల్లి మండలంలో అన్ని పంచాయతీలో చదువు నేర్చుకున్న 580మంది నిరక్షరాస్యలను గుర్తించి ఈ పరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాలు మేరకు 47అంగన్వాడీ కేంద్రాలు నందు, అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ చే వాల్యుయేషన్ చేసి సబ్మిట్ చెయ్యాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పరీక్ష కేంద్రాలు పరిశీలన అనంతరం తెలిపారు. నక్కపల్లి మండలంలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను ఎంపిడిఓ సీతారామ రాజు, ఎపి యం.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సీసీ అప్పారావులతో కలిసి ఈ సెంటర్లోను పర్యవేక్షించారు.

## విజయ ప్రకాష్‌ను సత్కరించిన ఆలయ కమిటీ పెద్దలు

నక్కపల్లి,మార్చి 23,ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని బండారుపేటలో అత్యంత వైభవంగా నిర్మించిన శ్రీ కోదండ రాముని ఆలయాన్ని పాయకరావుపేట కి చెందిన శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత విజయ ప్రకాష్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ కమిటీ పెద్దలతోపాటు గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ స్వాగతం పలికారు. అనంతరం ఆయనను రామకృష్ణ సత్కరించారు. ఆయనతోపాటు శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధ్యాపకులు ,గ్రామాలకు చెందిన మేడేటి శంకర్, అల్లాడ కొండబాబు, మీసాల బాబు తదితరులు ఉన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న కొప్పిశెట్టి

నక్కపల్లి,మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన దుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవానికి వచ్చిన ఆయనకు టిడిపి నాయకులు గోనగాల రామకృష్ణ గుడారులతోపాటు పలువురు ఆలయ కమిటీ పెద్దలు స్వాగతం పలికారు. ప్రజా కార్యక్రమం చేశారు. ఆయనతోపాటు దర్శించుకున్నవారు సర్పంచ్ రెడ్డి వరహాలు, కక్కిరాల సురేష్,వెలగా శ్రీనివాసరావు, జి.సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఆలయంలో తోట ప్రత్యేక పూజలు

నక్కపల్లి,మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న కనక దుర్గమ్మ ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా పలువురు భక్తులతో పాటు జనసేన పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ కమిటీ పెద్దలు ప్రసాదుల సింహాద్రి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి కానుకలు సమర్పించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ ఉపమాక గ్రామ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, మురళి, ప్రసాదుల వెంకటరమణ, ఎంపీటీసీ గొర్ల గోవిందు సర్పంచి గొర్ల నాగ అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ గొనగాల రామకృష్ణ, శ్రీను ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి,మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకోవడానికి రావడంతో గ్రామానికి చెందిన సర్పంచ్ గొర్ల నాగ అప్పలరాజు ,ఎంపీటీసీ గొర్ల గోవిందు లతోపాటు ఆలయ పెద్ద ప్రసాదుల సింహాద్రి తోపాటు పలువురు నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు దర్శించుకున్న వారిలో నక్కపల్లి మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ ఉపమాక మాజీ సర్పంచ్ మనబాల తాతారావు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## లోకో పైలెట్‌ను అభినందించిన మాధవ్

అనకాపల్లి, మార్చి 23, ప్రభాతవార్త

ఇటీవల అనకాపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పెద్ద ప్రమాదాన్ని తప్పించిన లోకో పైలట్ గురించి తెలిసిందే. అనకాపల్లి



మండలం, సీతానగరం కు చెందిన లోకో పైలట్ సుంకర వరహాల బాబు ఆదివారం అనకాపల్లి శ్రీ నూకాంభిక అమ్మవారి ని దర్శించు కున్నారు. ఈయనను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆలయంలో అర్చకులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి అభినందనలు తెలిపారు. బీజేపీ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, కోలపర్తి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు పీలా బుజ్జి, కొణతాల నూకరాజు, గల్లా కన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై వెళ్లి రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే

చోడవరం, మార్చి 23, ప్రభాతవార్త

చోడవరం మండలం గౌరీపట్నం బ్రిడ్జి నుండి ఎలిశెట్టి, కొరసాల వారి కల్లాల మీదగా వడ్డది బి టీ రోడ్ వరకు ఉన్న రోడ్డునీ స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆదివారం ద్విచక్ర వాహనం పార్టీ కార్యకర్తలతో రైతులతో కలిసి వెళ్లి పరిశీలించారు.



ఈ రోడ్డుపై రాకపోకలకి చాలా ఇబ్బందిగా ఉందిని గ్రామ నాయకులు, రైతులు చెప్పడంతో స్పందిం చిన ఆయన రోడ్డు నీ పరిశీలించి వెంటనే సంబధిత అధికారుల కు ఫోన్‌లో మాట్లాడి ప్రతిపాదన తయారు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ బోడ్డేటి గంగాధర్, జనసేన సీనియర్ నాయకుల శిరపురపు రమేష్, సకూరు కోటేశ్వరరావు, గౌరిపట్టన్నం, నరసయ్య పేట, గాంధీగ్రామం కుటమి నాయకులు పాల్గొన్నారు.

## 8 క్వార్టర్ బాటిల్స్‌తో వ్యక్తి అరెస్టు

గొలుగొండ, మార్చి 23, ప్రభాతవార్త



8 క్వార్టర్ బాటిల్స్‌తో లింగంపేట గ్రామానికి చెందిన కర్రీ అప్పలనాయుడు పట్టుబడినట్లు కృష్ణా దేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. మద్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారంపై రైడ్ చేయగా అప్పలనాయుడు వద్దనుండి 8 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన మద్యను సీజ్ చేసి కేసు నమోదు చేసామన్నారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని ఎస్ఐ తెలిపారు. మద్యం అక్రమ రవాణా గాని అమ్మకాలు గాని జరిపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.












# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన హెూం మంత్రి అనిత

నక్కపల్లి, మార్చి 23, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో పేదలకు హెూం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు వైద్య సాయంగా మంత్రి ఈ చెక్కులను అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ఎన్డీయే కూటమి పాలన అందిస్తుందని హెూం మంత్రి అనిత అన్నారు. మంత్రి చేతుల మీదుగా చెక్కులు అందుకున్న బాధితులు కారే సోమోరమ్మ (300,808), కోడ జగన్నాథం (37,100), సత్యనారాయణ (59,602), కోనేటి రాజేంద్ర (48,795), మదదా వెంకటరమణ (1,22,558), జశ్మీత (73,469), పి. వెంకటరమణమ్మ (2,65,000), యస్. సత్యవతి (2,56,354), టి. రాజేశ్వరి (81,000), వై. ప్రభావతి (37,205) ,టి .చిరంజీవి ( 5,00,000), బి .చక్రరావు ( 69,358), బి .దుర్గా ( 30,000), బి ,సత్యవతి ( 81,000) ,బి. అప్పలనర్స ( 2,17,429), నూకరాజు ( 1,03,296), సిహెచ్. గణేష్ ( 41,084), జీ. ఈశ్వరరావు ( 91,096), శ్రీను (41,200) ,సింహాచలం (88,916) లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కోన అప్పలరాజు, మాజీ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వేంపాడు నూకాలమ్మవారికి జలాభిషేకం

నక్కపల్లి, మార్చి 23, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్టాత్మంగా కొత్త అమావాస్య సందర్భంగా మండలంలోని వేంపాడు నూకాలమ్మ జాతర పురస్కరించు కొని ఆదివారం పెద్ద ఎత్తున మహిళలు ఊరేగింపుగా వెళ్లి ఆదివారం జలాభిషేకం చేశారు. ఈనెల 28వ తేదీన కొత్త అమావాస్య జాతర జరగబో తుంది. ఈ జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తారు.

# కూటమి హయాంలోనే గ్రామాల్లో కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణాలు

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం(నాతవరం),మార్చి 23,ప్రభాతవార్త:

కూటమి హయాంలోనే గ్రామాల్లో కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఆదివారం నాతవరం మండలం ఎంబి. పట్నం వద్ద రూ. 8లక్షల నిధులతో జరుగుతున్న కల్వర్టు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కానీ కూటమి హయాంలో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పట్టిందన్నారు. సీసీ రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే కూటమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఈశ్వరరావు, ఎఇ వెంకటేశ్వరమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివాజీ, పారిశ్రామిక వేత్త వెలగా వెంకటకృష్ణరావు, జనసేన నాయకులు గుడివాడ అసెన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్టలరీగా మార్చితేనే గోవాడకు మంచి రోజులు

## రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలే ముఖ్యం -గోవాడ స్టోర్స్‌లో 300 కోట్లతో డిస్టలరీ యూనిట్ ఏర్పాటు -సుముఖత వ్యక్తం చేసిన సీఎం -డిపిఆర్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం -ముఖ్యమంత్రిని కలిసిన చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు -డిస్టలరీతో పాటు బాటలింగ్ యూనిట్ కూడా -విలేకర్ల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే రాజు

చోడవరం, మార్చి 23, ప్రభాతవార్త



కష్టాలు కడలిలో నెట్టుకొస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని అన్ని విధాల ఆదుకొని లాభాల బాటలో కి తెచ్చి పూర్వ వైభవం చూడాలంటే ఇక్కడ డిస్టర్లరీ ఫ్యాక్టరీ ఏర్పాటు ఎంతో అవశ్యమని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు స్పష్టం చేశారు. ఇందువలన రైతులకు కష్టాలు తీరి దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందు తారని చెప్పారు. అసెంబ్లీ సమావే శాలు ముగింపు సందర్భంగా మాడు గుల ఎమ్మెల్యే బండారు సత్యనారా యణతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి గోవాడ ఫ్యాక్టరీ స్థితిగతుల గురించి వివరించి ప్రత్యామ్నాయంగా ఇథనాలు గాని డిస్టర్లరీ ప్లాంట్ గాని ఏర్పాటు చేయాలని కోరమన్నారు. అయితే డిక్షనరీ ప్లాంటే మంచిదని తాము భావించి ముఖ్యమంత్రి కి వివరించమని ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వెల్లడించారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి ఎందుకు కావలసిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. చోడవరంలో ఈ ప్రయోగం విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సహకార చక్కర గ్రామాలలో ఇలాంటి విధానాలు ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి చెప్పారు అన్నారు. దీంతో గోవాడ ఫ్యాక్టరీలో డిస్టలరీ యూనిట్ ని పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు కానుందని తెలిపారు. ఫ్యాక్టరీ నష్టాలు బాట నుంచి బయటపడాలంటే ప్రభుత్వం నుంచి గ్రాంట్లు తెచ్చే కన్నా దీర్ఘకాల ప్రయోజనాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని దానిలో భాగంగానే డిస్టలరీ తోపాటు బాటిలింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తానే దీర్ఘకాల ప్రయోజనాలు పొందగలమన్నారు. 250 కిలో లీటర్ల సామర్థ్యం గల ఈ డిస్టలరీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు 250 నుంచి 300 కోట్ల వరకు మూలధనం అవసరం ఉంటదన్నారు. అయితే ఏడాదికి ఒకసారి వచ్చే చెరుకు పంట కన్నా యాదాదికి మూడుసార్లు వచ్చే మొక్కజొన్న వంటి పంటలపై దృష్టి సారించే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. అయితే నష్టాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీల ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 10000 కోట్ల రూపాయలు రివాల్వింగ్ నిధి ఏర్పాటు చేసింది అన్నారు. దీని ద్వారా మన ఫ్యాక్టరీ కూడా రుణం పొంది తద్వారా ఫ్యాక్టరీ ప్రయోజనాలు కాపాడవచ్చు అన్నారు. అయితే ఈ ఫ్యాక్టరీని కూడా సహకార రంగంలోనే కొనసాగించాలని ముఖ్యమంత్రిని కోరమన్నారు. ఎలాంటి ప్రైవేటు వ్యక్తుల పరం కాకూడదని చెప్పమన్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీ నిర్వహణకు ఐఏఎస్ అధికారులు ఉండేవారిని, కాబట్టి రానున్న రోజుల్లో కూడా ఐఏఎస్ అధికారుల సారాజ్యంలో ఫ్యాక్టరీ నిర్వహణ జరగాలని ముఖ్యమంత్రి నీ కోరడం జరిగిందన్నారు. అలాగే ముందుగా అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతోపాటు కాటాలు వేరుగా రైతులతో కూడా సమావేసాలు ఏర్పాటు చేసి వారితో చర్చించి చెరుకు పంట కన్నా మొక్కజొన్న పంటపై ఆసక్తి కలిగే విధంగా అవగాహన కల్పిస్తామని చెప్పారు. అయితే ఈ డిస్టలరి ఫ్యాక్టరీ ఏర్పాటుకు 40 నుంచి 50 కోట్లు రా మెటీరియల్ అవసరం ఉంటది అన్నారు. ఇందుకుగాను రైతులను ప్రోత్సహించి మెట్ట ప్రాంతాల్లో రైతులకు రుణాలు ఇచ్చి బోర్లు నిర్మించాలని పంటకు రుణాలు అందించాలని చెప్పారు. ప్రస్తుత ఫ్యాక్టరీ నష్టాలు బాటలో కొనసాగుతుందని, ఒక పంచదార బస్తా ఉత్పత్తికి 4000 రూపాయలు ఖర్చు అవుతుండగా మార్కెట్లో దీని విలువ 3300 నుంచి 3500 వరకు ఉందని దీని ప్రకారం బస్తా కి 500 రూపాయలు నష్టం వస్తుందని వివరించారు. ఈ విధంగా లక్ష టన్నుల చెరుకు క్రషింగ్ చేస్తే ఐదు కోట్ల రూపాయల వరకు నష్టం వస్తదని రెండు లక్షలు టన్నులు జరుగు క్రషింగ్ 10 కోట్లు నష్టం వస్తదని చెప్పారు. అందుకే గతంలో కూడా తాను చెప్పానని ఈ ఫ్యాక్టరీలో అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతుకు ఊపిరి పోయి వచ్చిన ఫ్యాక్టరీ లాభాలు బాటలో పయనిస్తాదని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కన్నా విమర్శలు చేసుకోవడం కన్నా దీర్ఘకాలిక ప్రయోజనాలు రైతు సంక్షేమం ముఖ్యమన్నారు. చిత్తశుద్ధితో ఆలోచనా చేయాలని రైతులను కోరారు. గోవడ ఫ్యాక్టరీకి ఆస్తులతో పాటు అప్పులు కూడా ఉన్నాయని, 40 ఎకరాల భూమి, కో జనరేషన్, విద్యుత్ సబ్స్టేషన్, యార్డు, ఖాళీ స్థలం వంటివి ఉన్నాయని ముఖ్యమంత్రి కి వివరించమన్నారు. కాబట్టి వీటిపై రుణాలు చేసి రైతు గర్వపడే విధంగా ఫ్యాక్టరీని ఆదుకోవాలని కోరమన్నారు. అలాగే ఇండస్ట్రియల్ సెక్రెటరీ యువరాజుని కూడా కలిసి పరిస్థితి వివరించామని చెప్పారు. త్వరలో గోవాడ ఫ్యాక్టరీ కి మంచి రోజులు వస్తున్నాయని ఎంపీ సీఎం రమేష్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని చెప్పారు.

# సామాజిక కార్యకర్త శివనారాయణం పై దాడిపై ఎంపీ స్పందించాలి

నర్సీపట్నం,మార్చి 23,ప్రభాతవార్త:

సామాజిక కార్యకర్త శివనారాయణరాజుపై రమేష్ స్పందించాలని రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయ పడింది. దాడి చేసిన వారు ఎంపీ సీఎం రమేష్పా ఆరోపణలు చేస్తావా అని దాడి చేశారని కాబట్టి ఎంపీ. గారు తనకు తెలుసా తెలియదో అనే విషయాన్ని స్పష్టం చేయాలని రెండ్ టేబుల్ సమావేశంలో పలువురు వర్తలు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకు లపై దాడులను వ్యతిరేకించడానికి రవి అస్తమించని సామ్రాజ్యం బ్రిటిష్ వారిని గడగడలాడించిన స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన ఈ ప్రాంతం ఎప్పుడూ కూడా ముందుంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన గురవయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇలాంటి చర్యలు చాలా సిగ్గుచేటని



వెంటనే ఎంపీ సీఎం రమేష్ స్పందించాలని డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ నర్సీపట్నం. ఇన్చార్ట్ బట్ట నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి దాడులను చేయించడం జరిగిన దాడి మీద అనకాపల్లి ఎంపీ సీఎం మంచి సంస్కృతి కాదని ప్రశాంతమైన నర్సీపట్నం ప్రాంతంలో ఇలాంటి దాడులు. చేయించడం ద్వారా సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారో ఎంపీ తెలియజేయాలని డిమాండ్ చేశాడు. రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులపై జరుగుతున్నటువంటి ఇర్కాటీ దాడులను ఖండించరపోతే ఇదే సంస్కృతి అన్ని చోట్ల జరుగుతుందని ప్రశ్నించే వారిని భయపెడతారని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకూడదని శివనారాయణరాజాకి అండగా అందరం నిలబడతామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు వెలగ ఆగాన్నాదం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు దురదృష్టకరమని పిరికిపంద చర్యలని ఈ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. బిజెపి పెద్దలతో ఈ విషయం చర్చించి తగిన పరిష్కారం జరిగే లాగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ట్యాక్స్ ఫెయిర్స్ అసోసియేషన్ నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లో కలిసికట్టుగా ఎదుర్కోవాలని పోలీసులు ఎంపి సరిగా స్పందించలేని పరిస్థితుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐద్వా నాయకులు సూర్యప్రభ, లగుడు గౌరీ, న్యాయవాది టైపురెడ్డి భద్రాచలం స్వేరో నాయకులు ప్రకాశరావు. ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫణీంద్ర, యుటిఎఫ్ నాయకులు గాయత్రి, సాంబమూర్తి బహుజన ఐక్యవేదిక నర్సీపట్నం కన్వీనర్ దేవుడు. గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కె మోహన్, కాంగ్రెస్ పార్టీ నుండి కచాల చిన్నబాబు, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కనకరాజు, క్షత్రియ పరిషత్ నాయకులు అరవింద్ కుమార్ రాజు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సమన్వయకర్తగా స్వేరో నెట్వర్క్, రాష్ట్ర కన్వేనర్ ఎం. చిట్టయ్య స్వేరో వ్యవహరించారు. అనం తరం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గన్న వ్యక్తులు బాధితుడు శివ నారాయణరాజుతో వెళి డిఎస్పీ శ్రీనివాసరావును కలిశారు సత్వరమే ఈ కేసులో దోషులను పట్టుకొని శిక్షించాలని కోరారు.



అసెంబ్లీ సమావేశాల అనంతరం జరిగిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతగా నిలిచిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న దృశ్యం...

(నక్కపల్లి- ప్రభాతవార్త)

# శ్రీ నూకాంభిక దేవస్థానం పాలకమండలి సభ్యునిగా సతీష్

అనకాపల్లి, మార్చి 23, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంభిక అమ్మవారి ఉత్సవ కమిటీ పాలకమండలి సభ్యునిగా సూరె సతీష్ ను నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో పదవీ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఉత్సవ చైర్మన్ పీలా నాగ శ్రీను, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతు న్నామని అన్నారు.




























## నేడు దళపతిగుడలో బి.వి.కె ఏకోపాధ్యాయ పాఠశాలల సమ్మేళనం

అరకులోయ, మార్చి 23, ప్రభాత వార్త :-
అరకులోయ మండలంలోని దళపతి గుడ గ్రామంలో నేడు సోమవారం ఏకోపాధ్యాయ పాఠశాల సమ్మేళనం కార్యక్రమం జరగనున్నట్లు స్థానిక భారతీయ విద్యా కేంద్రం ఇన్చార్జి ప్రిన్సిపల్ కె వెంకటరావు , సూపర్వైజర్ మాదాల సహదేవ్ తెలిపారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ భారతీయ విద్యా కేంద్రం 1957వ సంవత్సరంలో విశాఖపట్నంలో ప్రారంభించబడినదని , అది జిల్లాల్లో 35 పాఠశాలలు , మూడు జూనియర్ కళాశాలలు , రెండు డిగ్రీ కళాశాలలను విద్యార్థి సమగ్ర వికాసమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అలాగే విద్య ద్వారా సమాజ సేవ చేయాలన్న సంకల్పంతో బీ వి కె గిరిజన మరియు మత్స్యకార గ్రామాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలల పేరిట 200 ఉచిత విద్యాలయాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ఈ నేపథ్యంలో నేడు దళపతి గుడ గ్రామంలో ఏకోపద్యాయ పాఠశాలల బాలల సమ్మేళన కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల తర్వాత సాంస్కృతిక కార్యక్రమం ల అభ్యాసం ఉంటుందని, మధ్యాహ్నం రెండున్నర గంటల తర్వాత నాలుగు గంటల వరకు సమ్మేళన నిర్వహణ ఉంటుందని వారు తెలియజేశారు . ఈ సమ్మేళన కార్యక్రమం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పిల్లల ప్రతిభను వీక్షించి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ టీచర్లకు పోషన్ భీ పఢై భీ అంశంపై ముగిసిన శిక్షణ

### సిడిపిఓ ఎం. వరహాలమ్మ....




ముంచంగిపుట్టు మార్చి 23 (ప్రభాతవార్త)::
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ భీ పఢై భీ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మండలంలో గల 99 అంగన్వాడి కేంద్రాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ముంచంగిపుట్టు మాతా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఎం. వరహాలమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ భీ పఢై భీ కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తల సామర్థ్యం పెంచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. పౌష్టికాహారం పై దృష్టి సారించడంతోపాటు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నాన్ ఫార్మల్ విద్య నాణ్యతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. బాల్య సంరక్షణ మరియు విద్యా మరియు అంగన్వాడీ కేంద్రంలో అనుసరించాల్సిన పద్ధతులపై ప్రాథమిక అవగాహనతో వారిని సమర్థం చేయడానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ కోఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ వారు అంగన్వాడి వర్కర్ల అందరికీ శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక మరియు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల కు పిల్లల్లో పోషకాహార , సూక్ష్మ పోషకాహారలోపాలను గుర్తించడం తోపాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు బాలింతలకు వివరించడం, పోషకాహారం లోపాల వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించటం, పరిసరాల పరిశుభ్రత, గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను సంబంధిత అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు బాలింతలు గర్భిణీ స్త్రీలకు ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని, ఈ అంశాలపై సంబంధిత అంగన్వాడీ టీచర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని ఆమె సూచించారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు మరియు ప్రీ స్కూల్ పిల్లల్లో రక్తహీనత పౌష్టికాహార లోపం వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత సంబంధిత అంగన్వాడి టీచర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజేశ్వరి, వరహాలమ్మ, పార్వతి, జయ భారతి, సత్యనారాయణమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ వి. సురేష్ తో పాటు మండలంలో ఉన్న 99 అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారు ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం:



పాడేరు,మార్చి 23, ప్రభాతవార్త:
పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో కీ.శే. దాశరధి శర్మ వారి కుటుంబ సభ్యులు మరియు వనుగు దాన్ ప్రణీతశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్ జనరల్ ఎం.ఉదయ్ భాస్కర రావు, విశాఖ డీ ఐ జి జి.బాలకృష్ణ,విశాఖ మరియు అల్లూరి జిల్లా రిజిస్ట్రార్ జి.ఉపేంద్రరావు,అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్ ఎం.మన్మదరావు,విశాఖ సబ్ రిజిస్ట్రార్ ఎస్.మోహన్ రావు, కె.రమేష్,డీ.ఉపేంద్రరావు,సీనియర్ అసిస్టెంట్ ఎస్.శేఖర్ రావు,పాడేరు,రంపచోడవరం ప్ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపక్కన దుకాణాల తొలగింపు..



పాడేరు,మార్చ్23,ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు గ్రామపంచాయతీలో ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్న రోడ్లమీద ఉన్న దుకాణదారులను తొలగించారు.అలాగే రోడ్డు పక్కన ఉన్న కాయగూర షాపులు యజమానులు అందరిని రైతు బజార్లోకి తరలించారు. రోడ్ల పక్కన దుకాణా దారులకు ఇటుపైన దుకాణాలు ఏర్పటు చేసిన ఏడల జరిమానా విధించనున్నానని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లవ రాజు, ఎంపీడీవో తేజ రతన్, ఈవోపీఆర్డి రమేష్ హాజరయ్యారు.

## అంగన్వాడీ పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం



పాడేరు,మార్చి23,ప్రభాతవార్త:
పాడేరు ప్రాజెక్ట్ పరిధిలో మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం సీడీపీఓ పి రూన్సీ రాణి ఆధ్వర్యంలో కార్యకర్తలకు శిక్షణ ఘనంగా నిర్వహించడం జరిగింది. గర్భవతులు, బాలింతలుకు, పిల్లలకు ఆహారం, విద్య పట్ల అవగాహన ఎలా కల్పించాలని, మరియు ప్రీస్కూల్ సంసిధత విషయాల పట్ల అవగాహన కార్యక్రమం 3 రోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపెర్వైసోర్ పాల్గొన్నారు. అలాగే మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ఈనెల 24.వ తేదీ నుండి 26వ తేదీ వరకూ 3 రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని సీడీపీఓ తెలియ జేశారు. ఈ కార్యక్రమం ఎంపీడీఓ, ఐసీడీస్ కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని సీడీపీఓ పి రూన్సీ రాణి తెలియజేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు పోరాటాల్లోకి రావాలి



పాడేరు,మార్చి 23,ప్రభాతవార్త:
భారత స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తినీ కొనసాగించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస పిలుపునిచ్చారు.పాడేరు పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పుల దండవేసి నివాళి అర్పించారు. అనంతరం పి.అప్పల నరస మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు,భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని తెలిపారు. యువత ఉద్యమ స్ఫూర్తి తో దేశ రక్షణకై పోరాడాలని అన్నారు. దేశం ఎదురుకుంటూన ఉన్మాదం ప్రమాదకరమైనది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే భారత దేశం యొక్క గొప్పతనాన్ని కీర్తించారు. జాతీయ వాదం పేరుతో దేశం లో మత సామరస్యానికి ప్రమాదం తెచ్చారని, పాలకుల అవినీతి, అక్రమాలపై యువత ప్రశ్నించాలని కోరారు. సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్న పాలకుల విధానాలను వ్యతిరేకించాలని, భారత రాజ్యాంగం రక్షణకు ప్రజా ఉద్యమాలు పెరగాలని అప్పుడే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్. సుందరరావు, దాస్, చిన్నారావు, రావణం, తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### వినియోగదారులు సహకరించాలి - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు



కొయ్యూరు మార్చి 23 ప్రభాతవార్త
ఈనెల 25 మంగళవారం మండల కేంద్రంలోని కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్ లో పెయింటింగ్ తో పాటు ఇతర మరమ్మతుపనులు చేపట్టనున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, దీనిని గుర్తించి వినియోగదారులు సహకరించాలని పాడేరు ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఈఎస్ఎం అప్పారావు ఒక ప్రకటనలో కోరారు. ఈ పెయింటింగ్, మరమ్మతు పనుల వలన కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కాకరపాడు, కొయ్యూరు, సింగవరం, చింతవానిపాలెం, మర్రివాడ, లూసం, మంప, రేవళ్ల, ఎం. మాకవరం, పిట్టచలం, నడింపాలెం, చింతలపూడి, గింజర్తి,చీడిపాలెం, దొడ్డవరం, రాజేంద్రపాలెం, సురేంద్రపాలెం, నిమ్మలపాలెం, తుమ్మల బంధ, గుడ్లపల్లి, బూదరాళ్ల గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు ముందుగా అప్రమత్తమై అత్యవసర పనులకు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలన్నారు.

## ప్రజా గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడిఓ..ప్రేమ సాగర్.

ఎటపాక: మార్చి 23 ( ప్రభాత వార్త):
జిల్లా కలెక్టరు ఆదేశాల తో మండలం లో ప్రతి సోమవారం ఉదయం పదకొండు గంటలకు పబ్లిక్ గ్రీవెన్స్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు అని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ప్రేమ సాగర్ ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ గ్రీవెన్స్ కు మండల స్థాయి అధికారులు అందరు అందుబాటులో ఉండాలి అని అన్నారు. అలాగే మండలం ప్రజలు మీ సమస్యలు ఏమైనా ఉంటే గ్రీవెన్స్ లో అధికారులదృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తారు అని అన్నారు. అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## శ్మశాన వాటిక అభివృద్ధి చేస్తున్నాం

### చింతపల్లి సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత.



చింతపల్లి మార్చి 23 ప్రభాతవార్త.
చింతపల్లి మేజర్ పంచాయితీ స్మశానవాటికను అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ ,సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె స్థానిక ఎంపీపీ కోరాబు అనుష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత దశాబ్దాల కాలంగా చింతపల్లిలో ఉన్న స్మశాన వాటిక దట్టమైన పిచ్చి మొక్కలు , చెత్త,చెట్లు తో నిండి పోవడం వల్ల లోపలికి వెళ్లి అంత్యక్రియలు చేయడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు అన్నారు. దీంతో గత్యంతరం లేక స్మశాన వాటిక ముఖ ద్వారం వద్దనే అంత్యక్రియలు జరపవలసి వచ్చేదన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని ఆలోచనతో ఎన్ఆర్జిఎస్ సమన్వయంతో పంచాయతీ నిధులు కూడా వెచ్చించి సుమారు 450 మీటర్ల మేర సిసి రోడ్డు, దహన క్రియలు జరిపించడానికి షెడ్డు, రచ్చబండ మరియు స్మశాన వాటిక ఎదురుగా ఉన్న పంచాయతీ షెడ్డు నుంచి నీటిని అందించడం వంటి ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పోరాబు అనూష దేవి విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయిస్తామని, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య బోరు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దాసరి వరలక్ష్మి, 7 వార్డ్ మెంబర్ ఎర్రంశెట్టి వెంకాయమ్మ, కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్వల్లి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అప్పారావు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు దాసరి మచ్చ రాజు సోషల్ మీడియా కో మధు సోమరాజు ముసురుపాము ధారబాబు నగేష్ ధారబాబు తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులకు ఉల్లాస్ పరీక్షలు



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాత వార్త
వయోజనుల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులు తీరిదిద్దటానికి ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమంలో వారు నేర్చుకొన్న అంశాలపై ఆదివారం ఉల్లాస్ పరీ క్షలను నిర్వహించడం జరిగిందని ఏ. పై. యం రామాంజనేయులు అన్నారు. మండలంలో 40 కేంద్రాల్లో ఒక్కో కేంద్రానికి 10 మంది వంతున ఈ పరీక్షలను వ్రాసారని అన్నారు. పూర్వపు వయోజనవిద్య స్థానంలో ఉల్లాస్ గా మార్పు జరిగిందన్నారు. మహిళలు వారి సంతకాలను వారు చేసే స్థాయికి అలవాటు అయ్యారని మండల మహిళా సమాఖ్య ఏ.పి. యం రామంజ నేయులు వెల్లడించారు. పరీక్షలకు వి. ఓ. ఏ లు ఇన్విజిలెటర్లుగా, సీసీ లు పర్యవేక్షణ చేశారని వివరించారు. ఈకార్యక్రమంలో ఏ.పి.యం రామాంజనేయులు, సీసీ లు యం. సుధాకర్, సి. హెచ్. వి. వి. సత్యనారాయణ, వి. కళ్యాణ చక్రవర్తి, కె. లక్ష్మినారాయణ, ఎల్. లింగమ్మ, ఎల్. రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్, 40 మంది వి. ఓ ఏ లు పాల్గొన్నారు.

## పర్యాటకులకు మార్గాన్ని తెలిపే సూచిక బోర్డు ఏర్పాటు




చింతపల్లి మార్చి 23 ప్రభాతవార్త.
లంబసింగిలు పర్యాటకశాఖ రిసార్ట్ కు రావడానికి మార్గాన్ని(డైరెక్షన్) తెలియజేసే బోర్డును ఏపీటీడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మిన్ పద్మావతి ప్రారంభించారు. ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి శీతాకాలంలో పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. ఇటీవల కాలంలో కొత్తగా వేస్తున్న హైవే రోడ్డు పనులలో భాగంగా పాత సూచిక బోర్డులు దెబ్బ తిన్నాయి. వాటి స్థానంలో కొత్త సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా పర్యాటకులు రిసార్ట్కు చేరుకోవడానికి మార్గం సులభతరము అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పర్యాటకశాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు, పర్యాటకశాఖ అధికారులు జి .దాసు ,సాహితి రాజేంద్ర పాల్గొన్నారు.

## కోరుకొండలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

### డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ దినేష్ కుమార్.



చింతపల్లి మార్చ్ 23.ప్రభాతవార్త.
ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి వుండాలని. కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ , డాక్టర్ దినేష్ కుమారులు అన్నారు. మండలంలోని కోరుకొండ గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఆదివారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ టీబీ దినోత్సవం ( ఈనెల 24వ) సందర్భంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి రావడానికి ప్రధాన కారకమైన పొగాకు, మరియు పొగాకు తయారీ ఉత్పత్తులు సిగరెట్టు, ఖైని, గుట్కా, పాన్ పరాగ్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్షయ వ్యాధి పట్ల భయపడవలసిన అవసరం లేదని,ఇప్పుడు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ పరీక్షలు ఉచితముగా చేయించుకోవచ్చునని సూచించారు.. రెండు వారాల కు మించి ఎడతెరిపి లేని దగ్గు ఉన్నట్లయితే కచ్చితంగా పరీక్షలు చేయించు కోవాలని వారు సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడాలని వైద్యులు తెలిపారు .ఈ కార్యక్రమంలో , ఎస్ టి ఎల్ ఎస్ గౌరీ, సూపర్వైజర్ ప్రసాద్, సుమర్ల అప్పారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి.

### మెగా రక్తదాన శిబిరంలో 52 యూనిట్ల రక్తం సేకరణ.

### చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం .విజయ భారతి.




చింతపల్లి మార్చి 23 ప్రభాతవార్త.
అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వహించేరక్తదాన శిబిరంలో భాగంగా శనివారం చింతపల్లి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు రక్తాన్ని దానం చేయడంలో అపోహలు పడవద్దు అని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడమే కాకుండా రక్తదానం చేసిన వారికి కూడా సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయులు అందరూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి రక్తదానాన్ని స్వచ్ఛందంగా దానంచేశారు. ఈ రక్తదాన శిబిరంలో 52 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర నాగరాజు, జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు, సభ్యులు ప్రసాద్ నాయుడు, డాక్టర్ రాఘవేంద్రరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మూడు గ్రామాల గిరిజనులు సచివాలయానికి వెళ్లాలంటే

## 30 కి. మీ.. సర్పంచ్ తొంటా ఆదిరాజు



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాత వార్త
మారేడుబాక పంచాయతీలో గల ఊర్లకులపాడు, కోసూరివారివీది, జి. శరభవరం గ్రామాలకు చెందిన గిరిజనులు వంచంగి సచివాలయానికి వెళ్ళాలంటే ఒక వైపు 30 కి. మీ. ప్రయాణం చేయాల్సిన వస్తోంది. దశాబ్ద కాలంగా జి. శరభవరం గ్రామం నుండి 6 కి. మీ కొండ మార్గం ద్వారా మారేడుబాక పంచాయితీ కేంద్రానికి రహదారి ఏర్పాటుకు అనుమతులు ఇప్పించాలని పలుమార్లు గిరిజనులు అర్జీలను ప్రజాప్రతినిధులు ద్వారా అధికారులకు ఇవ్వడం జరిగింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులు రహదారికి ఎస్టిమేషన్ కూడా వేయడం జరిగింది. రహదారి ఏర్పాటుకు అనుమతులు ఇప్పించాలని సర్పంచ్ తొంటా ఆదిరాజు జిల్లాకలెక్టరకు అర్జీని ఇచ్చినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ రహదారి ఏర్పడితే 10 కి. మీ దూరంలో సచివాలయానికి చేరుకునే అవకాశం ఉంటుందని గిరిజనులు అంటున్నారు.

## బిసి కార్పొరేషన్ రుణాలకు ధరఖాస్తుల గడువు పెంపు

### కొయ్యూరు ఎంపిడిఓ ఎస్ కె వి ప్రసాద్



కొయ్యూరు, మార్చి 23, ప్రభాత వార్త
బిసి కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో అందించే రుణాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 25 తేదీ వరకూ గడువు ఉందని ఎంపిడిఓ ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు. బ్యాంకులో అప్పులు ఉన్నవారు అర్హులు కారని అన్నారు. బ్యాంకు వారి పరిశీలన ఆధారంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుదారులు వయస్సు 35 సం. లోపు ఉండాలన్నారు. కాపులకు 60 సం.ల వరకు ధరకాస్తు చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. ఆదాయ ధృవపత్రం, కుల ధృవపత్రం, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు మండల పరిషత్ కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునని ఎంపిడిఓ ప్రసాద్ వివరించారు.

## ఇద్దరు మావోయిస్ట్ పార్టీ ఏరియా కమిటీ సభ్యులు ఎస్పీ ఎదుట లొంగుబాటు



పాడేరు,మార్చి 23, ప్రభాతవార్త:
సిపిఐ (మావోయిస్టు) పార్టీ చర్ల–శబరి ఏరియా, బికే ఏ ఎస్ ఆర్ డివిజన్, ఏరియా కమిటి సభ్యుడు మరియు శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్, రవ్వకోస అలియాస్ జగదీష్,(22) అలాగే అల్లూరి జిల్లా ఏటపాక పోలీస్ స్టేషన్ పరిధి, జగ్గరం గ్రామస్తుడు మరియు పామేడ్ ఏరియా కమిటీ, సిఎన్ ఎం కమాండర్ మరియు ఏరియా కమిటీ సభ్యుడు పోడియం రమేష్26) ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధి, ఉడతమాల పంచాయతీ ఉడతమాల గ్రామస్తుడు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట స్వచ్ఛందంగా పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టుల వివరాలను వెల్లడించారు. మావోయిస్ట్ పార్టీ, చర్ల–శబరి ఏరియా, బి కే ఎ ఎస్ ఆర్ డివిజన్, ఏరియా కమిటి సభ్యుడు మరియు శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ రవ్వకోస అలియాస్ జగదీష్ తల్లిదండ్రులు రవ్వజోగ మరియు బుద్రికి ఇద్దరు సంతానంలో (ఒక సోదరుడు) పెద్ద కుమారుడుగా, జగ్గరం గ్రామం, ఏటపాక పోలీసు స్టేషన్ పరిధి, అల్లూరి జిల్లా లో 2002వ సంవత్సరంలో జన్మించాడు. 2019 వ సంవత్సరంలో, ఇతనికి 17 సంవత్సరాల వయసులో, పూనేం తులసి ఏ సి ఎం శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ (2024 ఈ ఓ ఎఫ్ లో మరణించాడు) తన గ్రామానికి తరచుగా వెళ్లి, వారిని పార్టీలో చేరడానికి మావోయిస్టుల భావజాలం వైపు గ్రామస్తులను ప్రేరేపించేవాడు. ఈ విషయంపై పూనేం తులసి, ఎ సి ఎం శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ ప్రసంగాలకు ఆకర్షితుడు రవ్వ కోస అలియాస్ జగదీష్ 2019 జూన్ 25న, పూనేం తులసి ఏ సి ఎం , శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ ఆధ్వర్యంలో, శబరిఎల్ ఓ ఎస్ లో దళసదాస్సీగా చేరాడు. రవ్వ కోస అలియాస్ జగదీష్ జూలై నెల 2019 వరకు 20 రోజులు పాటు శబరి ఎల్ ఓ ఎస్ లో పనిచేశాడు. ఈ సమయంలో, పూనెం తులసి ఏ సి ఎం, శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ బృందంతో కలిసి తుమ్మరేల మరియు చుట్టుపక్కల గ్రామాలను సందర్శించి, విప్లవాత్మక పాటలు పాడి, సమావేశాలు నిర్వహించేవాడన్నారు.. ఆగస్టు నెల 2019లో జబ్బఘట్ట గ్రామ అటవీ ప్రాంతం శివార్లలో 10 రోజుల శిక్షణ పూర్తయిన తర్వాత, ఇతనిని శబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ పూనేం తులసి, ఏ సి ఎం దళ సభ్యునిగా నియమించాడు. ఆ తర్వాత ఇతనిని మంగు డీ వి సి ఎం మణుగూరు ఎల్ జి ఎస్ కు బదిలీ చేశాడు. అప్పటినుండి ఇతను డిసెంబర్ 2021 వ సంవత్సరం వరకు పనిచేశాడు. తరువాత ఇతను 2022 జనవరిలో చర్ల ఎల్ ఓ ఎస్ కు బదిలీ అయ్యాడన్నారు. డిసెంబర్ నెల 2023 లో, ఆజాద్ ఎస్ జెడ్ సీ ఏం మరియు అరుణ డీ వి సి ఎం లు జబ్బగట్ట గ్రామ ఆటవీప్రాంతంలో ఏరియాకమిటీ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆజాద్ ఎస్ జెడ్సిఎం ఈతనిని చెన్నపురం అర్ పి సి మిలీషియా కమాండర్గా పదోన్నతి కల్పించారన్నారు.

**తరువాత జూన్ 2024లో ఆజాద్ ఎస్ జెడ్ సి ఎం**

ఇతనిని ఏరియాకమిటీ సభ్యునిగా పదోన్నతి కల్పించి మరియు శబరి ఎల్ ఓ ఎస్ కు కమాండర్ గా నియమించారన్నారు. రవ్వ కోవ అలియాస్ జగదీష్ పలు సంఘటనలో పాల్గొన్నాడని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. మావోయిస్ట్ పార్టీ, పామేడ్ ఏరియా కమిటీ, సి ఎన్ ఎం కమాండర్ మరియు ఏరియా కమిటీ సభ్యుడు పోడియం రమేష్ అన్నారు. పోడియం రమేష్ తన తల్లిదండ్రులు పోడియం ఉరయ్య మరియు లక్ష్మమ్మలకు, నలుగురి సంతానంలో (అన్నయ్య, అక్క తమ్ముడు) చిన్న కుమారుడుగా ఉడతమల గ్రామం మరియు పంచాయతీ, పామెడ్ పోలీసు స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జన్మించాడన్నారు. పోడియం రమేష్ 1998లో జన్మించారు. 2016 వ సంవత్సరంలో, ఈయనకు 18 సంవత్సరాల వయసులో, లక్మా, ఎ సి ఎం పామెడ్ ఎ సి సి ఎన్ ఎం కమాండర్ తన గ్రామానికి తరచుగా వచ్చేవాడు. ఈ సమయంలో సి ఎన్ ఎంబృందం సహాయంతో పాటలు మరియు నృత్యాల ద్వారా గ్రామస్తులను ప్రేరేపించి, మావోయిస్టు భావజాలం వైపు గ్రామస్తులను ప్రోత్సాంచేవాడని ఈ సమయంలో సి ఎన్ ఎం బృందం యొక్క పాటలు మరియు సాంస్కృతిక కార్యకలాపాలు మరియు లక్మా, ఎ సి ఎం పామెడ్ ఎ సి సి ఎన్ ఎం, కమాండర్ ప్రసంగాల వైపు పోడియం రమేష్ఆకర్షితుడయ్యా డన్నారు. 2016 వ సంవత్సరంలో, లక్మా , ఎసిఎం సి ఎన్ ఎం కమాండర్, పామెడ్ ఎ సి, ఇతనిని పామెడ్ ఎ సి సి ఎన్ ఎం, బృందంలో దళ సదస్సిగా చేర్చాడు. దళ సదస్సిగా చేరిన ఒక నెల తర్వాత, ఇతనికి జబ్బఘట్ట ఆటవీ ప్రాంతంలో 15 రోజుల శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి అయిన తరువాత ఆగస్టు నెల 2016 లో మధు, డీ వి సి ఎం , పామెడ్ ఎ సి, ఇతనిని పామెడ్ ఎ సి AC, సి ఎన్ ఎం పార్టీసభ్యునిగా పదోన్నతిని కల్పించారాన్నారు. అప్పటినుండి ఇతను సెప్టెంబర్ 2019 వరకు పార్టీసభ్యునిగా పనిచేశాడు. అక్టోబర్ నెల 2019 లో పామెడ్ ఎ సి లో మధు డీ వి సి ఎం ఇతనిని సిఎన్ ఎం కమాండర్ గా నియమించాడు. జనవరి నెల 2020 లో, వికాస్ దాదా ఎస్ జెడ్ సి ఎం ఇతనిని పామెడ్ ఎ సి లో ఏరియా కమిటీ సభ్యునిగా పదోన్నతిని ఇచ్చి, తిరిగి మరలా సి ఎన్ ఎం కమాండర్ గా నియమించాడు. 2020 నుండి 2024 వరకు ఎ సి ఎంగా మరియు పామెడ్. ఎ సి లో సి ఎన్ ఎం కమాండర్ గా పనిచేస్తున్నప్పుడు, ఇతనికి 15 రౌండ్లతో కూడిన .303 రైఫిల్ కేటాయించారని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. ఈయన పలు సంఘటనలో పాల్గొన్నాడన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అయన పిలుపు నిచ్చారు. అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పాడాలని మావోయిస్టులకు ఎస్పీ కోరారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గాని, బంధుమిత్రుల ద్వార గాని తమ దగ్గర లోని పోలీసు స్టేషన్ లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులును గాని సంప్రదించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు,(ఆపరేషన్స్) రంపచోడవరం, జగదీష్ అడహల్లీ, అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు కె. ధీరజ్, అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 25 వరకూ బి. సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల గడువు : ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాత వార్త
బి. సి. కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిటీతో అందించే రుణాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 25 తేదీ వరకూ గడువు ఉందని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలియ జేస్తున్నారు. రాజవొమ్మంగి బ్యాంకు పరిధిలో 20 రుణాలు, జడ్డంగి బ్యాంకు పరిధిలో 14 రుణాలు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. బ్యాంకులో అప్పులు ఉన్నవారు అర్హులు కారని అన్నారు. బ్యాంకు వారి పరిశీలన ఆధారంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుదారులు వయస్సు 35 సం. లోపు ఉండాలన్నారు. కాపులకు 60 సం. వరకూ ధరకాస్తు చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. ఆధాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు మండల పరిషత్ కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునని ఎంపిడిఓ వెల్లడించారు.

## క్రీడలలో గిరిజన యువతకు ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు.



హుకుంపేట , మార్చి 23, ప్రభాతవార్త:
క్రీడలలో గిరిజన యువతకు ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని హుకుంపేట ఎస్సై ఎల్ సురేష్ తెలిపారు. మండలం లోఉక్కుర్బ గ్రామంలో స్వయభువు శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ఉక్కురుబ గ్రామంలో ఆదివారం నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువతలో కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉండడం వలన శారీరక దృఢంగా ఉంటూ ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. గిరిజన యువతలో ఆర్థిక పరిస్థితులు కారణంగా గ్రామాలకే పరిమితం అవుతూ తమ ఉల్లాసం కోసమే క్రీడలాడుతున్నారని పేర్కొన్నారు. వారిలో ఉత్తమ నైపుణ్యాలు సాధించాలని పట్టుదల ఉన్న ప్రోత్సాహం లేక వెనకంజ వేస్తున్నారన్నారు. అధికారులు కొంచెం చొరవ తీసుకుని వీరిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏప్రిల్ నెల 12,13,14, తేదీల నిర్వహించే నిర్వహించే వార్షికోత్సవం సందర్భంగా మండల స్థాయి క్రికెట్ టోర్లమెంట్ లో మొత్తం 64 టీములు పాల్గొంటుందని ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 20,000 వేలు, రెండవ బహుమతిగా 10, వేల రూపాయలను . ఎప్రిల్ 13వ తేదీన వార్షికోత్సవంనకు విచ్చేయు ముఖ్యతిధులు చేతుల మీదుగా అందజేస్తార న్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కంబిడి సత్యనారాయణ, క్రికెట్ టోర్లమెంట్ కమిటీ కన్వీనర్ గేమ్మెలి దిలీప్ మురళి, తామర్ల జనార్దన్ తడిగిరి ఎంపీటీసీ పరదాని బీమాలిగేశ్వరరావు . ఆలయ కమిటీ సీనియర్ సభ్యులు ఉత్సవా, మహిళ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ పెనుమాలి రంజిత్ కుమార్ గారు, ఆలయ సలహాదారులు లకే బొంజుమజ్జి, లకే నీలకంఠం మాస్టర్ గారు, ఆలయ ప్రదాన కార్యదర్శి పూజారి రాంబాబు, కోశాధికారి కాంబిడి కామేశ్వరావుతదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోగేష్ భౌతిక కాయాన్ని నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ నాయకులు

### పాంగి పరశురామ్, పాంగి నరసింగరావు



దుంబ్రిగుడ, రూరల్, మార్చి 23ప్రభాత వార్త
:మండలం పనసపుట్టు గ్రామానికి చెందిన వంతల జోగేష్ (40) వైఎస్ఆర్సీపీ సీనియర్ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న నిన్న శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకొని జోగేష్ భౌతకకాయాన్ని నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, దుంబ్రిగుడ మండలం వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురామ్ దుంబ్రిగుడ మండలం వైఎస్ఆర్సీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాంగి నరసింగరావు, ఈ సందర్భంగా జోగేష్ భౌతికకాయాన్ని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ శ్రీరాములు, సింహచలం, కృష్ణ రావు,అశోక్ కుమార్,సర్పంచ్ గుమ్మా నాగేశ్వరావు, మట్టం శంకర్ మట్టం కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## జి. కొత్తపల్లికి వెళ్ళాలంటే రాళ్ళే .. రహదారి





రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

జి. కొత్తపల్లి గ్రామానికి వెళ్ళాలంటే రాళ్లు లేచి బాట దర్శనమిస్తుంది. వంచంగి పంచాయితీ జి. కొత్తపల్లి గ్రామంలో 100 గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన కుటుంబాలు వారు నివసిస్తున్నారు. కొండలింగంపర్తి గ్రామ ఆర్ అండ్ బి. రోడ్డు నుండి ఒక కిలోమీటరు దూరంలో ఈ గ్రామ రహదారి మధ్యలో కాలువ ఉంది. కాలువ ప్రాంతంలో ఏట వాలుగా సప్టా ఉంది. ప్రతీ ఏడాది వర్షాకాలంలో కాలువ పొంగితే జి. కొత్తపల్లి గ్రామస్తులకు బయటకు రాలేని పరిస్థితి రెండు, మూడు రోజులు ఉంటుంది. ఈ సమయాల్లో నిత్యవసర వస్తువులు, అత్సవసర వైద్య సేవలకు రావాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారు. జిల్లా కలెక్టర్, ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు అధికారి వారు వంతెనతో కూడిన రహదారి ఏర్పాటుకు సహకారం అందించాలని సర్పంచ్ కొర్రాబు పద్మావతి కోరుతున్నారు.

## సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం .

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.**

**జివిఎంసి ఇన్చార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, మార్చి 23: ప్రభావార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మార్చి 24 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి,జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు మార్చి 24 వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## గీతం సిబ్బందికి క్రీడా పోటీలు ముగింపు

విశాఖపట్నం, మార్చి 23: ప్రభావార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గీతం స్టాఫ్ క్రీడా పోటీలు ఆదివార తేది:23%-03-%2025న ముగిశాయి. గీతం అధ్యాపకులకు, సిబ్బందికి మద్య ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాలలో నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మంది పాల్గొని క్రీడలలో తమ సత్తాను చాటారు. బ్యాడ్మింటెన్ పోటీలో 65 మంది పురుష ఫ్యాకల్టీ సభ్యులు, 25 మంది మహిళా ఫ్యాకల్టీ సభ్యులుతో మొత్తం 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం 135 మంది సభ్యులు 15 జట్లుగా ఏర్పడి టైటిల్ కోసం పోటీ పడగా క్రికెట్ పోటీలో 21 జట్లు నాకౌట్ పద్ధతిలో పోటీపడ్డాయి. ఆదివారం జరిగిన బహుమతుల పంపిణి కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ విజయ కుమార్ హజరై విజేతలకు పతకాలు అందజేశారు, క్రీడాకారులను అభినందించారు.ఈ క్రీడా పోటీల ద్వారా సిబ్బంది మరియు అధ్యాపకులు పని వత్తిడులను తగ్గించుకొని ఉత్తేజంగా రోజువారి విధులు నిర్వహిస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు.

## కోలాటం శిక్షకురాలు నూనెల లావణ్య కు ఘన సత్కారం



గాజువాక,మార్చి 23,ప్రభాతవార్త:

గురజాడ కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా సాంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న మహిళ రథసారథులను శనివారం సత్కరించడం జరిగింది. దానిలో భాగంగా మల్కాపురం గొల్ల వీధి ప్రాంతానికి సంబంధించిన జై శ్రీ కృష్ణ కోలాటం గ్రూప్ లో ఉన్నటువంటి పిల్లలను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందించారు. అదేవిధంగా సంఘ ప్రతినిధి,కోలాటం శిక్షకురాలు నూనెల లావణ్య ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది.

## దివ్యశ్రీ కి రాష్ట్ర గవర్నర్ అభినందన



గాజువాక,మార్చి 23,ప్రభాతవార్త:

రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో పాల్గొన్న సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్ కుమారి పి.దివ్యశ్రీ ని రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అమరావతిలోని తన నివాసమైన రాజభవన్ లో అభినందించారు. దేశ సేవకు యువత అంకితం అవ్వాలని ఆయన అన్నారు. ఆమెతోపాటు ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ సేవా పథకం తరఫున రిపబ్లిక్ డే పెరేడ్లో పాల్గొన్న వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. ఆదివారం నగరానికి విచ్చేసిన దివ్యశ్రీని సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు దివ్యశ్రీ సేవలను కొనియాడారు. దివ్యశ్రీ గతంలో ప్రత్యేక సేవా శిబిరాల్లో, పూర్వ గణతంత్ర దినోత్సవ శిబిరంలో, యువజన ఉత్సవాలలో, వికసిత భారత్ చర్చ కార్యక్రమాల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే.

## భీమిలి అయ్యప్ప సేవా పీఠం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




భీమునిపట్నం మార్చి 23 ప్రభాతవార్త

భీమిలి బీచ్ రోడ్ లో ఉన్న అయ్యప్ప స్వామి సేవ పీఠం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో భాగంగా కంటి సంబంధిత సమస్యలు, దంతాల సమస్యలు, నరాల బలహీనత తో బాధపడుతున్న సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికవర్ ఆసుపత్రి మరియు ప్రజ్వల డెంటల్ ఆసుపత్రి సిబ్బంది తమ సేవలను అందించారు. ఈ శిబిరాని వై ఎస్ఆర్ సీ పి నాయకులు ముత్తం శెట్టి. మహేష్ ప్రారంభించారు. అనంతరం మొకర.నర్సింగ రావు ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన గురు స్వామి అడిదం. సన్యాసిరాజు సంస్మరణలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవ పీఠానికి చెందిన గంటా. నూకరాజు, కదిరి జగన్నాథం ఎర్రు నాయుడు, అలిపిల్లి. నర్సింగరావు, గొలగాని. నరేంద్ర కుమార్, వాసుపల్లి జానకిరామ్, వి. సత్తిరాజు, గ్రామ పురోహితులు మధు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ జ్ఞానమనే సంపదతో జీవితాన్ని పరిమళింపచేద్దాం




ఆనందపురం, మార్చి 23, ప్రభాతవార్త:

మండలంలోని బోనిలో ఆదివారం సంత్ నిరంకారీ సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ నుంచి విచ్చేసిన పవిత్ర ప్రవచిస్తూ వర్తమాన సద్గురు మాత సుదీక్ష మహారాజ్ ఆదేశంతో సత్సంగం నిర్వహించుకుంటున్నా మని చెప్పారు. బ్రహ్మజ్ఞానం పొందటమే మోక్షానికి మార్గం అని ప్రతి మానవుడు కొంత సమయం వరకే మంచి మానవుడిగా ఉండగలుగుతాడని అయితే జీవితాంతం మంచి మానవుడిగా జీవించటానికి ఎంతో సాధన అవసరమన్నారు. అంతటా రమించి ఉన్న నిరంకార ప్రభు పరమాత్మను దర్శిస్తూ దైవగుణాలను ధారణ చేయాలన్నారు. ఇతరులకు సుఖ శాంతులు చేకూరాలనే పవిత్ర భావన అందరి మదిలో కలిగి ఉండాలని చెప్పారు. దీనికి మనం స్వయంగా జ్ఞానప్రకాశంలో జీవిస్తూ సత్యమార్గం వైపు అడుగులు వేసేలా ఇతరులకు ప్రేరణ కలిగించాలనిబోధించారు. మానవుడు లౌకిక సంపద, పేరు ప్రతిష్టలు పొంది కూడా తన వాస్తవ జీవిత లక్ష్యాన్ని తెలుసుకోనట్లయితే ఇవన్నీ వ్యర్థమేనని వివరించారు. దేహం నశించిన తరువాత లక్ష్యసాధనకై ఏమీ చేయలేమని శ్వాస ఉండగానే, మానవ జన్మ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సర్పంచ్ అప్పలకొండ, సన్యాసినాయుడు , నిరంకారీ మండల్ విశాఖపట్నం అధ్యక్షులు మీర్పూరి ప్రేమ, బోని ముఖి సత్యనారాయణ రాజు , పార్వతమ్మ , శ్యామ్ , సేవాదళ్ ఇంచార్జ్ రవి పాల్గొన్నారు.

## నేడు పద్మశ్రీ ఘంటసాల, పద్మశ్రీ మొహమ్మద్ రఫి జయంతి వేడుకలు

జగదాంబ మార్చి 23 ప్రభాతవార్త

భూషణ్ బ్రదర్స్ అండ్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ సాంస్కృతిక సినీ సంగీత సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఉత్తర దక్షిణ భారత సంగీత గాన గంధర్వులు పద్మ శ్రీ ఘంటసాల పద్మ శ్రీ మొహమ్మద్ రఫి జయంతి వేడుకలను ఈ నెల 24 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ద్వారాక నగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు బి. ఫణి భూషణ్, గాయకుడు డి. భూపతి రావు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హిందీ, తెలుగు, సినీ గీతాలతో సినీ సంగీత విభావారి నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిధి, సన్మాన గ్రహిత "సంగీత స్వరభూషణ" వెలిచేటి సీతారామయ్యకు భూషణ్ బ్రదర్స్ ఆత్మీయ పురస్కారమును అందజేయనున్నట్టు తెలిపారు. సంగీత ప్రియులంత కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ గాయని గాయకులు మధుర గీతాలను ఆలపించనున్నట్టు తెలిపారు.

## ఆధ్యాత్మిక ద్వారా సమాజ శాంతిని కాంక్షిద్దాం..

**మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ....**



విశాఖపట్నం, మార్చి 23: ప్రభావార్త

ప్రపంచ శాంతికి మానవాళి శాంతి జీవనానికి కేవలం ఆధ్యాత్మికత సనాతన ధర్మం ఉపకరిస్తుందని మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు ఉద్ఘాటించారు. వైకుంటగిరి శ్రీ అనంత వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నగరంలో గ్రీన్ పార్క్ హొటల్లో ఆలయ ధర్మకర్త ఈ కర్రి సముద్రారెడ్డి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వామివారి చిత్రపటాల ఆవిష్కరిస్తూ గోకరాజు గంగరాజు గారు మానవాళి మనుగడకు శాంతియుతమైన జీవనానికి సన్మార్గంలో సమాజం పయనించడానికి ఆధ్యాత్మికత ఎంతో దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ మన జీవన గమనంలో ఆధ్యాత్మికతను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని శారీరక మానసిక రుగ్మతలను సైతం ఈ ఆధ్యాత్మికత నిర్మూలిస్తుందని సనాతన ధర్మం ద్వారా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఆలయ ధర్మకర్త కర్రి సముద్ర రెడ్డి మాట్లాడుతూ సుమారు పది కోట్లు వ్యయంతో రెండు సంవత్సరాలు శ్రమించి వైకుంఠగిరి శ్రీ అనంత వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని నిర్మించడం ప్రతిష్టించడం ఆ వెంకటేశ్వర స్వామి కల్పించిన అదృష్టమని ప్రతి ఒక్కరు కూడా స్వామివారిని దర్శించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా కౌన్సెల్ మాజీ సభ్యులు జీ ఏ నారాయణ రావు మాట్లాడుతూ వైకుంటగిరి శ్రీ అనంత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మించడం నేటి తరానికి రాబోయే తరానికి ఒక స్ఫూర్తి అని ఇంతటి ఘనకార్యం సాధించిన సముద్రా రెడ్డి గారు చిరకాలం చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. తిరుపతి దర్శనం వెళ్లలేని భక్తులందరూ వైకుంఠ గిరి శ్రీ అనంత వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి తిరుపతనుభూతిని పొందగలరని ఆ స్వామివారి ఆశీస్సులతో ఈ సమాజం ఈ ఆంధ్రప్రదేశ్ త్వరగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అతిథిగా బొబ్బిలి వంశస్థులు గోన సీతారామస్వామి విజయ్ శ్రీధర్ మంత్రి శ్యాంసుందర్ మొదలైన వ్యక్తులు పాల్గొన్నారు. స్వామి వారి చిత్రపటాన్ని ఆవిష్కరించి ప్రసాదాలు తీర్థప్రసాదాలు అధితులకు అందజేశారు

## పోలమాంబ అమ్మవారి జాతరకు సన్నాహాలు



ఆరిలోవ, మార్చి 23, ప్రభాతవార్త

జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువైవున్న గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు ఏప్రిల్ 11 నుంచి 15 వరకు జరుపుటకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ కాలనీ గ్రామ ప్రజలు, వివిధ సంఘాలు, సంజయ్ గాంధీ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు, ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు, కార్యదర్శి కెర్రు తాతారావు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు మాట్లాడుతూ గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి పంచ రాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు సిద్ధం కావాలని అన్నారు. ప్రతి ఏడాది అమ్మవారి జాతర ఘనంగా జరుగుతుందని ఈ ఏడాది కూడా అదే విధంగా అంగరంగ వైభవంగా జాతరను విజయవంతం చేయాలని కోరారు. సంజయ్ గాంధీ కాలనీ పెద్ద ప్రాంతం కాబట్టి కాలనీ మొత్తం లైటింగ్, పండగ రోజు సాంస్కృతిక కార్యక్రమాలకు మూడు స్టేజీలు వేయుటకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు వారి అభిప్రాయాలను తెలియజేశారు.

## మరమ్మత్తులకు నోచుకోని లక్కవరం టూ నర్సీపట్నం రోడ్డు !!

### ప్రమాదపుటంచులో రహదారి!! ప్రయాణాలులి !!

మోతుగూడెం ప్రభాతవార్త మార్చి:23



అల్లూరి జిల్లా చింతూరు మండలం లో వున్నా లక్కవరం టూ నర్సీపట్నం రోడ్ అనేక మరమ్మత్తులకు గురై నాలుగేళ్లు గడుస్తున్నా అధికారులు దృష్టి సారించకపోతే రాబోయో వర్షకాలం లో బారినష్టాన్ని చవిచూసే ప్రమాదం ఉంటుందేమోనని పలువురు వాపోచున్నారు.ప్రధానంగా మోతుగూడెం పంచాయితి పరిదిలో ఉన్నా పోరుబాయి గ్రామం దిగువన ఉన్నా మూలమలుపుల కల్వర్ట్ రహదారి పాయింట్ వద్దా ప్రయాణం చేయాలంటే! ఆదమరచి డ్రైవింగ్ చేస్తే సుమారు 70 అడుగుల లోయలోకీ పడిపోయే ఆస్కారం వుంది! ఈ రహదారికి ఇరువైపుల సుమారు గా! 100 అడుగుల పొడవు 70 అడుగుల వరకు దిగువ నుండి పై భాగం ఎత్తు వరకు రహదారికి ఇరువైపుల రిటైనింగ్ వాల్స్ నిర్మించకపోతే ఎలాంటి ప్రమాదాలు జరిగినా!! బారి నష్టాన్ని చవిచూసే ప్రమాదం వుంది! ప్రతి నిత్యం వందల వాహనాలు పర్యాటకులు ఇదే ప్రదాన రహదారి పై ప్రయాణిస్తారు. అంతేకాకుండా రాత్రీ సమయాల్లో అంతఃరాష్ట్ర రవాణా సర్వీసులైన విశాఖ భద్రాచలం పాడేరు బస్సు సర్వీసులు కూడా ఈ రహదారిపైన వెళుతుంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రోడ్డు మరమ్మత్తులపై ఇప్పటికే భారినిదులు ఖర్చుచేస్తు అభివృద్ది పథం వైపు దూసుకెళ్తుంది. కాని అల్లూరి జిల్లాలో లక్కవరం టూ నర్సీపట్నం రహదారి కి మాత్రం అనేక చోట్ల మరమ్మత్తుపనులు చేపట్టటం లో కాలయాపనకు సాక్షంగా అనేక పర్యాయాలు బస్సులు మరమ్మత్తులకు గురై అర్ధరాత్రుల్లో దట్టమైన అడవుల్లో బిక్కు బిక్కు మంటూ భయంతో ప్రయాణికులు నరకయాతన అనుభవించిన క్షణాలు సందర్భాలు ఎన్నో నెలకొన్నాయి! ఈ మన్య ప్రాంత గిరిజనులకు భద్రతాలోపాలు లేని రహదారి మార్గాలను కల్పించేలా రాభోయే వర్షాకాలం లోపు రహదారి భద్రత కల్పించే రహదారులను నిర్మించాలని ప్రయాణికులు కోరుచున్నారు

## ఘనంగా నూకాలమ్మ వారి జాతర మహోత్సవాలు



విజయనగరం, మార్చి 23 ప్రభాతవార్త

ఈ నెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు శ్రీ నూకాలమ్మ వారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, యడ్ల రాజేష్ తెలియజేశారు. ఆదివారం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో జాతరకు సంబంధించిన కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు, యడ్ల రాజేష్ మాట్లాడుతూ విజయనగరం మంగళవీధి, పాత పశువుల మార్కెట్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి 67వ వార్షికోత్సవ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 22వ తేదీ శనివారం సాయంత్రం నూకాలమ్మవారికి పాలాభిషేకం నిర్వహించి జాతర మహోత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా ప్రతీ రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చేవారికి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే 28వ తేదీన శ్రీ అమ్మవారి చల్లదనం మహోత్సవం, అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఘటాలతో, శక్తి, గారడి, పులివేషాలతో జరిగే ఊరేగింపులో భక్తులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ సంవత్సరం లాగే అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వజ్రపు నవీన్ కుమార్, యడ్ల భాస్కరరావు, రొంగలి శరత్ బాబు రాజేంద్రప్రసాద్, వెంపడాపు వెంకటరావు, పిన్నింటి సునీల్ , యడ్ల రాంబాబు, యడ్ల శ్రీనివాస్, తణుకు హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శ్రీనుని పరామర్శించిన విజయ సాయి రెడ్డి

విజయనగరం, మార్చి 23 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమారుడు ప్రణీత్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజ్యసభ మాజీ సభ్యుడు ఆదివారం విజయనగరం వచ్చి చిన్న శ్రీనును పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని, సానుభూతిని తెలియచేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రణీత్‌కు విజయ సాయి నివాళులర్పించారు.

## యాభై శాతం సబ్సిడీపై విద్యుత్ అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోండి



మక్కువ, మార్చి 23 ప్రభాతవార్త:

గృహ విద్యుత్ వినియోగదారులు 50 శాతం సబ్సిడీపై ఈనెల 30వ తేదీ వరకు అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవడానికి ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ అవకాశం ఇచ్చినట్లు పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాగాన గోపాలరావు నాయుడు వెల్లడించారు. వినియోగదారులకు లోవోల్టేజ సమస్య తలెత్తకుండా లోడ్ పెంచుకునే అవకాశం సంస్థ ఇచ్చిందని ఆయన అన్నారు. వన్ కిలో వాట్‌కు అసలు ధర 2,250 కాగా సబ్సిడీపై 1,250 తగ్గించి, 2 కిలో వాట్లు 4,450 చెల్లించాల్సి ఉండగా 2,450, మూడు కిలోవాట్లుకు 6.650 కాగా 3,650, నాలుగు కిలోవాట్లకు 8,850 కాగా 4,850, ఐదు కిలో వాట్లకుకు 11,050 కాగా 6050 చెల్లిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఉల్లాస్ పథకంలో భాగంగా నిరక్షరాశ్య వయోజనులకు పరీక్షలు

పాచిపెంట, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలో వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్ పథకంలో భాగంగా ఆదివారం పలువురు వయోజనాలకు అక్షరాస్యత పరీక్షా నిర్వహించినట్టు ఎంపీడీవో బీ వి జె పాత్ర తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూమండలంలో 58 గ్రామాలలో 72 పరీక్షా కేంద్రాలలో పరీక్షా నిర్వహించగా మొత్తం 1344 మంది హాజరయ్యారనీ తెలిపారు. ఈ పరీక్షలో మండలంలో గల ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఇన్విజిలేటర్ గా వ్యవహారించడం జరిగిందినీ తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం ఇద్దరు నేతలు కృషి ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, మార్చి 23 ప్రభాతవార్త :



రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఇద్దరు నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.ఆదివారం మండలంలోని వేములాపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తారని తెలిపారు.ఇప్పటికే వృద్ధులు తదితర వారికి 4000వేల పెన్షన్,ఉచిత గ్యాస్, ఇసుక ,సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణం ఇలా చాలా పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించలేదని ఆమె దుయ్యబట్టారు.ఇక వేములాపల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అద్దాల మేడలు అక్రమ కట్టడాలు

సాలూరు, మార్చి 23 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో మేము చేసేదే శాసనం మేం కట్టేదే కట్టడం అంటూ వ్యాపారస్తులు అద్దాల మేడలు అక్రమంగా నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులు కళ్ళకు నల్లటి వస్త్రం కట్టేసి మాకేం కనబడలేదని ప్యాకేజీలు తీసు కొని దృతరాష్ట్రుని పాలన చేస్తున్నారని పుకార్లు గట్టిగా వినిపిస్తున్నాయి. అలాగే వీరి అక్రమ సంపాదన పై నిఘా సంస్థలు దృష్టి పెట్టక పోవడంతో అక్రమ వసూళ్ల అలవాటైందని టాక్ నడుస్తుంది. అలాగే దీనిపై ఆరాతీసి పాత్రికేయులు వార్తలు రాస్తున్న వాటిని కూడా లైట్ గా తీసుకోని డోంట్ కేర్ అంటు దేకో మై దందా అంటూ సవాలు విసురుతున్నారు.వీరి ఓవరాక్షన్ ఎలా ఉంటుందంటే పట్టణంలో బలహీన వర్గాలవారు కాలువ గట్టు మీద మెట్టు కట్టిన అలాగే చిన్న బడ్డీ కోసం నిర్మాణం చేపట్టిన అక్కడకు జేసీబీ తీసుకెళ్లి హడావిడి చేయడం వారి పొట్ట కొట్టడంలో తగ్గేదేలే అనడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదిలా ఉంచితే పట్టణంలో రద్దిగా ఉన్న ప్రాంతాలలో అనుమతులు లేకుండా బహులు అంతస్తుల నిర్మాణాలు చేపట్టి పార్కింగ్ ప్లేస్ కూడా వదలకుండా వాటిని కూడా షాపులుగా తయారు చేసి వ్యాపారస్తులకు అద్దెకివ్వడం అక్రమార్కులు వెన్నతో పెట్టిన విద్య . దీనిపై చర్యలు తీసుకోండి మహాప్రభో అని మున్సిపల్ అధికారులను అడిగితే వారికి నోటీసులు ఇచ్చాం త్వరలో చర్యలు ఉంటాయని రొటీన్ సమాధానం చెప్పడం అది విని కొందరు వెర్రి పుష్పాలు అవ్వడం కొసమెరుపు అనే చెప్పక తప్పదు.

## శత శాతం అక్షరాస్యతే ఉల్లాస్ ప్రధాన లక్ష్యం: ఎంపీడీవో సురేష్

చీపురుపల్లి. మార్చి 23 ప్రభాతవార్త



నిరక్షరాస్యులైన వయోజనులలో శతశాతం అక్షరాస్యత సాధించటమే ఉల్లాస్ యొక్క ప్రధాన ఉద్దేశం అని చీపురుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ సురేష్ అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలంలోని 37 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మన మండలం లో వున్న నిరక్షరాస్యులు ను శతశాతం ను అక్షరాస్యలను చేసీ భారత్ దేశంలో నిరాక్షరాస్యత లేకుండా చేయడం లో వాలెంటీర్స్ బాధ్యత కీలకమైనది అన్నారు. ఈ నేపథ్యంలోనే మండలం లో 183మంది వాలంటీర్ టీచర్స్ ద్వారా 1830 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.15 సంవత్సరాలు దాటిన చదువురాని వయోజనులకు వాలెంటీర్స్ కి 10మంది చొప్పున అక్షరాస్యులును చేసే బాధ్యత గతంలో అప్పజెప్పడం జరిగిందన్నారు. అప్పటి నుంచి మారినచ 2025 వరకు అప్పగించిన వయో జనులకు తర్ఫీదు ఇచ్చి అక్షరాసునయలుగా చేసఇ వారికి నేడు 32 కేంద్రంలలో పరీక్షలు ఉదయం పది గంటల నుంచి సాయంనరతం ఐదు గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు 97శాతం మంది హాజరు కావడం విశేషమన్నారు. రాష్ట్ర పరిశీలకులు కె.దొరబాబు, ఎ.సోమేశ్వరరావు, డిఆర్డిఎ ఏపిఎం కె.గీత, ఎంఎల్ఒ హరీష్, వెలుగు ఏపిఎం ఎస్.అప్పలనాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలి.. ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు..



చీపురుపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

చీపురుపల్లి లో వెలసిన శ్రీ శ్రీ సంతానలక్ష్మి అమ్మవారి ఆశీస్సు లు ప్రతి ఒక్కరికి లభించాలని శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు అన్నారు. ఆదివారం నాడు శ్రీ సంతానలక్ష్మి 41 వా జాతర మహోత్సవాలు ముగింపు సందర్భముగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచిన వారికి సంతాన ప్రాప్తి లభిస్తుందన్న గట్టి నమ్మకం ప్రజల్లో నెలకొంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామ నాయుడు, గద్దె బాబురావు తనయుడు గద్దె అనురాగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు కూడా అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున, చీపురుపల్లి మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, వీరితో పాటు వైస్సార్సీపి నాయకులు స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, ఎంపిటీసీ ప్రతి నిధి కోసిరెడ్డి రమణ, సోషల్ మీడియా ఇంచార్చ్ ప్రభాత్ కుమార్, పేకాపు ప్రసాద్ గెరిడి రామారావు, డబ్బాడ ఆనంద్, వెంకీ, కంద్యాన వసంత్, రాము, కనకరాజు, కార్యనిర్వకులుతో కలిసి అమ్మవారికి ఆలయ అర్చకులుతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## ఉల్లాసంగా "ఉల్లాస్" పరీక్షలు

### 1812 నిరక్షరాస్యులు హాజరు

గజపతినగరం, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలోని 36 పాఠశాల పరీక్ష కేంద్రాలలో ఆదివారం నిరక్షరాస్యులు కోసం నిర్వహించిన ఉల్లాస్ పరీక్షలు ఉల్లాసంగా జరిగాయి. ఈ పరీక్షల కోసం మండలంలో 36 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేయగా, 1830 మందికి గాను1812 మంది నిరక్షరాస్యులు పరీక్షలకు హాజరైనట్లు నిర్వాహకులు, వెలుగు ఏపీఎం లోపింటి సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల నిర్వహణను ఎంపీడీవో బి. కళ్యాణి, ఏపీఎం సత్యనారాయణ , శ్రీనిధి మేనేజర్ అరుణ కుమారి పరిశీలించారు. వెలుగు సీసీలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. పరీక్ష కు 18 మంది మాత్రమే గైర్హాజర్ అయ్యారని తెలిపారు. ఎక్కువ శాతం పరీక్షకు హాజరు కావడం, ప్రశాంతంగా పరీక్షలు జరగడం పట్ల ఏపిఎం సత్యనారాయణ సంతృప్తి వ్యక్తం చేశారు.

## సమస్యలపై ధ్వజమెత్తిన సభ్యులు



గరివిడి, మార్చి 23 ప్రభాతవార్త :

తమ తమ గ్రామాల్లో నెలకొన్నసమస్యలు పరిష్కరించాలని సభ్యులు ధ్వజమెత్తారు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు సమావేశాలు ఎందుకు దండగని వారు ప్రశ్నించారు. ఎంపీపీ మీసాల విజయ లక్ష్మీ అధ్యక్షత గరివిడి మండల సర్వసభ్య సమావేశం ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరం లో జరిగింది. గరివిడి గర్భాము రోడ్డు అధ్వాన్నానికి అద్దం పడుతోంది, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ఈ రహదారి పక్కనున్న నివాసితులు ధూళి దుమ్మి పీల్చు తూ రోగాలు బారిన పడుతున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టాలని మొర పెట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కొండపాలెం 3 ప్రాదేశిక సభ్యుడు యడ్ల సూర్యా రావు మండిపడ్డారు. గొల్లల ములగాం నుండి కోనూరు వరకు సుమారు 7 కోట్ల వ్యయం తో రహదారి నిర్మాణం, వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన జరిగినప్పటికి ఆ రహదారి నిర్మాణానికి నోచుకోలేదు, వంతెన కట్టలేదని కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు సభలో ప్రశ్నించారు. రేగటి అగ్రహారం లోగత 9 నెలలు గా పారిశుధ్య పనులు చేపట్టలేదని ఆ గ్రామ ప్రాదేశిక సభ్యుడు కడుముల రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డయేరియా తో గ్రామస్తులు అస్వస్థతకు లోనయ్యారని ఆయన పేర్కొంటూ తక్షణమే పారిశుద్ధం పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ఆయన ధ్వజమెత్తారు.కాగా రేగటి అగ్రహారం లో పారిశుధ్య పనులు చేపట్టామని ఈ ఓ ఆర్ డి.అండ్ పి.ఆర్.ఎల్.పుష్పాంజలి వివరణ ఇచ్చారు. అయితే ఎంపిడిఓ జోక్యం చేసుకుని పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటి ఇంటికి కుళాయిలు తో పాటు బోర్లు మంజూరు చేస్తామని గతంలో చెప్పారని అయితే తమ గ్రామంలో బోర్లు వేయలేదని బొండపల్లి ప్రాదేశిక సభ్యురాలు సాకేటి స్వప్న ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ లో కుళాయిలు ద్వారా నీటి సరఫరా చేస్తారే తప్ప బోర్లు వేయరని అధికారులు బదులిచ్చారు. గతంలో లో అధికారులు బోర్లు వేస్తామని చెప్పారని స్వప్న పేర్కొన్నారు. అధికారులు సర్పంచ్, ప్రాదేశిక సభ్యులకు ప్రాధాన్యత నివ్వడం లేదని,గ్రామాల్లో కి వస్తున్న అధికారులు మొక్కుబడి సర్వే చేసుకొని వారికి అనుకూల మైన వారికి ప్రభుత్వ పథకాలకి ఎంపిక చేస్తున్నారని అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్ మండిపడ్డారు. అయితే ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం జోక్యం చేసుకొని అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ప్రజాప్రతినిధులు కి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. సొంత స్థలం లో ఇళ్ళు కట్టుకునే వారికి ఒక్కో ఇంటి నిర్మాణానికి 3.50లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని హౌసింగ్ ఏ ఈ.నవీన్ పేర్కొన్నారు. దీనిపై కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, కొండపాలెం 3 ఎంపిటిసి యడ్ల సూర్యా రావు తదితర సభ్యులు మాట్లాడుతూ గతంలో ఇళ్ళు మంజూరై, ఇళ్ళు కట్టుకొలేని వారికి ఆ స్కీం వర్తింపజేయాలని కోరారు. అయితే అటువంటి ఆదేశాలు లేవని ఏ ఈ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతం ఇళ్ళు మంజూరు చేసి ఇళ్ళు నిర్మించు కోలేని వారి ఇంటి స్థలాలు రద్దు చేయడం పై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్య,వైద్య తదితర శాఖలు పై సమీక్ష జరిగింది. సమావేశంలో ఎంపిపి మీసాల విజయ లక్ష్మి, వైస్ ఎంపీపీ జి.రామ కృష్ణరాజు, మీసాల విశ్వేశ్వర రావు,ఎంపిడివో సుబ్రహ్మణ్యం,తహశీల్దార్ చింత బంగార్రాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చురుగ్గా ఆధార్ అప్.డేట్.సేవలు

దత్తిరాజేరు, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో రేషన్ డిపోలో వద్ద ఆధార్ అప్.డేట్ సేవలును ప్రజలు వినియోగించుకోవాలని మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పాలూరి అప్పారావు తెలిపారు పాచలవలసలో ఆధార్ అప్డేషన్ సేవలు చురుగ్గా సాగుతున్నాయని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్ చేయని వారి పేర్లు జాబితా డీలర్ల వద్ద ఉందని గ్రామాల్లో దండోరా వేసి అందరికీ తెలియపరిచామన్నారు గతంలో ఆధార్ అప్డేషన్ లేకుండా మీకు గాని మీ పిల్లల గాని లేనట్లయితే రేషన్ డిపో వద్దకు వచ్చి ఆధార్ అప్ డేట్ చేయించుకోవలన్నారు ఈ నెల 31 తేదీ లోగా చేయించుకోపోతే రేషన్ సరుకులు ఆగిపోతాయన్నారు

## సర్పంచుల ప్రమేయం లేకుండా గ్రామాల్లో రోడ్లు నిర్మిస్తారా

### సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు ధ్వజం



గజపతినగరం, మార్చి 23 (ప్రభాతవార్త

గ్రామాల్లో తమ ప్రమేయం లేకుండా సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం అన్యాయమని మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల పనితీరు పై సమీక్ష జరుగుతుండగా, మధుపాడ, పి.ఎస్.ఆర్ పురం, కాలం రాజుపేట సర్పంచులు కె. పైడపునాయుడు ,గిడిజాల కామునాయుడు, ఈశ్వరరావు తదితర సర్పంచులు అడ్డు తగిలి, ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి హామీనిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులపై ప్రశ్నించారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా ఏ ప్రాతిపదికన సిసి రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నారని నిలదీశారు. ఇందుకు బదులుగా ఎంపీడీవో బి. కళ్యాణి ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి అప్పలనాయుడు కలుగజేసుకుని గ్రామసభల తీర్మానం ద్వారా ఈ పనులు మంజూరు చేసి, చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ విధానాన్ని సర్పంచులు తప్పు పట్టారు. అధికార పార్టీ తమ కార్యకర్తలకు పనులు కల్పించేందుకు సర్పంచులను విస్మరించడం రాజ్యాంగ ఉల్లంఘన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై వాడి వేడిగా చర్చ జరుగుతున్న సమయంలో జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ బెల్లాన దీపిక కలుగజేసుకుని ఈ అంశంపై సమావేశం తీర్మానం చేసి జిల్లా కలెక్టర్కు పంపేందుకు నిర్ణయించారు. ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారి సురేష్ తమ శాఖ పనితీరును వివరిస్తుండగా, మధుపాడ సర్పంచ్ పైడిపినాయుడు వివాదాస్పద కల్వర్ట నిర్మాణ విషయంపై నిలదీశారు. ఈ విషయంలో రెవెన్యూ ,ఇరిగేషన్ శాఖ అధికారుల ద్వంద్వ వైఖరి పై సర్పంచ్ పైడిపినాయుడు మండిపడ్డా రు. తాసిల్దార్ రత్నకుమార్ సమావేశానికి రాకపోవడాన్ని సభ్యులు ప్రశ్నించారు. రెవెన్యూ సమస్యలు గ్రామాల్లో చాలా ఎక్కువగా ఉన్నాయని, వీటిపై తమ సందేహాలకు ఎవరు సమాధానమిస్తారని సిఎస్డిటి ని నిలదీశారు. అలాగే విద్యాశాఖ, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల పనితీరుపై ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ జ్ఞాన దీపిక, వైస్ ఎంపీపీ లు కర్రీ శ్రీదేవి, గెద్ద దమయంతి, ఎంపీడీవో బి. కళ్యాణి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

పార్వతీపురం,మార్చి 22 ప్రభాతవార్త:



విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని స్థానిక ఆర్కే జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పూడి రామకృష్ణ అన్నారు. పట్టణం లోని లైన్స్ కళ్యాణ మండపంలో జనహిత, ఆర్కే కళాశాల ఫేర్వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని, అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. తద్వారా కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు. చక్కని ప్రణాళికతో నిరంతర శ్రమతో విజయం సొంతమవుతుందన్నారు. తమ విద్యాసంస్థల ద్వారా పేద సామాన్య కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందటం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువు కోసం, ఎంసెట్ ఐఐటి నీట్ తదితర కోచింగ్ కోసం విశాఖ, విజయవాడ, హైదరాబాద్ కు చెందిన విద్యా సంస్థలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆ స్థాయిలో ఇక్కడ తమ విద్యాసంస్థల్లో కోచింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎప్పటికీ తమ విద్యాసంస్థల ద్వారా పలు ర్యాంకులు సాధించినట్లు ఆయన గుర్తు చేశారు. ర్యాంకు సాధించడానికి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అవకాశాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్, అప్పలనాయుడు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి లేని ఉల్లాస్

మెరకముడిదాం, మార్చి 23 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరక్షర్యాసులను అక్షరాస్యులుగా తీర్దిదిద్దే విధంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వం సంకల్పం బాగానే ఉంది. అయితే ఈ కార్యక్రమం గతంలో చేపట్టిన వయోజన విద్యకు దీటుగా ఉంటాదనుకుంటే ఆదిలోనే హంసపాదుగా ఈ కార్యక్రమం నిర్వహించాల్సిందిన అధికారులే ప్రభుత్వ ఆశయాలకి గండి కొడుతునన్నారు. అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళ్లగా మండలంలో వయోజన నిరక్షరాస్య అభ్యాసకులకు నేడు గత రెండు నెలలుగా ఇచ్చిన శిక్షణ మేరకు పరీక్ష జరిగింది. పేరుకు శిక్షణ, కానీ ఎక్కడ శిక్షణ ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో అభ్యాసకులకు ఇచ్చిన పుస్తకాలు, పెన్‌లు వంటి సామాగ్రి అటకెక్కాయ్,. దీనికి సంబందించి నియమించిన వాలంటీర్లకి ఎటువంటి గౌరవ భృతి లేకపోవడంతో అభ్యాసకులకు ఎటువంటి శిక్షణ వారు ఇవ్వలేదు. దీంతో అభ్యాసకులు ఏ విధంగా రాస్తారో అన్నది జగమెరిగిన సత్యం. అయితే ఆదివారం అభ్యాసకులకు పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించింది. దీంతో అఘ మేఘాలపై వాలంటీర్లు అభ్యాసకుల్ని పిలిచి మీరు ఫొటో తీసుకుంటే సరిపోతాది. పరీక్ష రాయనవసరం లేదు మేం పరీక్ష రాసుకుంటామని శెలవిచ్చారు. దీనిని బట్టి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఉల్లాస్ కార్యక్రమం ఎంత అబాసుపాలైందో ఇట్టే ద్యోతకమవుతోంది. ఈ తంతు జరుగుతున్నప్పటికీ దీనికి సంబందించిన ప్రోగ్రాం అధికారులు తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదం. జిల్లా ఉన్నతాధికారులు ప్రతి పంచాయతీలో ఇద్దరు అభ్యాసుకుల తాలూకా పరీక్ష పేపర్లను పర్యవేక్షించితే అసలు భాగోతం బయటపడుతుంది. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి ఈ ఉల్లాస్ పరీక్షల నిర్వహణపై విచారణ చేయాల్సిందిగా మండల ప్రజానీకం కోరుతున్నారు.

## ఏపి గురుకుల కళాశాలకు మీ అందరి సహాయం కావాలి

### రాష్టంలో త్వరలో అన్ని రెడిస్సీలకు సిసి కెమెరాలు

బొబ్బిలి, మార్చి 23 ప్రభాతవార్త :



ఎపి గురుకుల విద్యాలయ సంస్థ ద్వారా నడుస్తున్న బొబ్బిలి బాలుర గురుకుల పాఠశాలను అభివృద్ధిచేసి ఇంటర్‌మీడియట్‌వరకు అప్‌గ్రేడ్‌చేయడానికి విద్యార్థి తల్లిదండ్రులు, రాజకీయనాయకులు జిల్లాకలెక్టర్ కృసి ఎంతైనా అవసరంమని ఎపి రెసిడెన్సీల్‌కార్యదర్శి విఎన్ మస్తానయ్యా అన్నారు. విజయనగరం, శ్రీకాకులం పార్వతీపురం మన్యం ప్రాంతంలో గురుకుల విద్యాలయ సంస్థ ఆద్వర్యంలో ఏవిదమైనా బాలర రెసిడెన్సీ కశాలశాల లేదని అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా తెలియజేసారు. మీనుంచి ప్రభుత్వానిక అబ్యర్ధన వస్తే ప్రభుత్వం ఇక్కడ ఇంటర్‌కళాశాల మంజూరి చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. ఇక్కడ కళాశాల ఏర్పాటుకు 12.22ఎకరాలు స్థలం ఉందని అన్నారు.ఇక్కడ ఏర్పాటుకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని మీ ప్రతిపాదలనఅవసరమని అన్నారు. ఆదివారం స్థానిక పాఠశాలకు సాధారణ పరిశీలనకువిచ్చేయు సందర్భంగా ఆయన మాట్లాడూ పాఠశాల అవరణలో ఉపాద్యాయులు నివశించే విదంగా ప్రభుత్వానికి ప్రతి పాధనులు పంపిస్థానని అన్నారు. అదనపు గదులు నిర్మాణంకు ప్రిన్సిపాల్ చర్యలుతీసుకొవాలని అన్నారు.రాష్టంలో అన్ని రెసిడెన్సీయల్ పాఠశాలకు సిసికెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎస్ఎంపురంలో 40ఎకరాలు భూమి 20ఎకరాలు భూమి అక్రమణకు గురైయిందని ఉన్నదానిలో ఇంటర్ విద్యాకు ప్రతి పాదనులు పెడతామని అన్నారు. 60 సంస్థలకు 50 పాఠశాలలు, 10 కళాశాలు,5 రాయలసీమలోనే ఉన్నాయని అన్నారు.బొబ్బిలి పాఠశాల లో 4మంది రెగ్యులర్ ప్రాతిపదికన ఉన్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్‌వారిని నియామకాలు జరపాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాద్‌రావు ఉన్నారు.

## వాడవేడిగా మండల సర్వసభ్యసమావేశం

రామభద్రపురం, మార్చి 23 ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామభద్రపురం గ్రామం కనిమేరక వీధిలో ఐరన్ ఫోల్ పూర్తిగా పడిపోయి ఉందని, ఎంపీటీసీ సభ్యులు బవిరెడ్డి చంద్ర, నర్సాపురం గ్రామంలో విద్యుత్ వైర్లు పూర్తిగా కిందకి వేలాడుతున్నాయని సర్పంచ్ కోట వెంకట నాయుడు, మిర్తివలస గ్రామంలో కేబుల్స్, స్తంభాలు పూర్తిగా లేవని సర్పంచ్ మజ్జి రాంబాబు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, బడి బయట ఉన్న పిల్లలను బడిలో ఆరుగురిని చేర్పించామన్నారు. ఆర్డబ్ల్యుస్ఏఈ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం క్రాస్ ప్రోగ్రాం కింద యాభై శాతం వరకు చేపట్టామని, మిగిలినవి ఈ నెలాఖరులాగా చేపడతామన్నారు. ప్రతి గ్రామంలో రక్షి మంచినీటి పథకాల వద్ద, బోర్ల వద్ద క్లోరినేషన్ చేయాలని పంచాయతీలకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యులు బవిరెడ్డి చంద్ర రామభద్రపురం గ్రామం బైపాస్ రోడ్డు కనిమెరకవీధిలో కాలువల కూడిక తీతలు పూర్తిగా నిండిపోవడంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోలేదని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దృష్టికి తీసుకువచ్చారు. రొంపిల్లి ఎంపిటిసి సభ్యులు బవిరెడ్డి శంకర్రావు మాట్లాడుతూ ఉల్లాస్ కింద వలంటీర్లు వివరాలు అడగ్గా మొక్కుబడిగా ఇచ్చారని వెలుగు ఏపిఎం అన్నపూర్ణమ్మ పై మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం ఏపీవో త్రినాథరావు మాట్లాడుతూ ఈ ఏడాది చెట్లుగట్ల మీద పనస మొక్కలు నాటుటకు సిద్ధంగా ఉన్నాయని ప్రస్తుతం ఫారం ఫండ్స్ సంబంధించిన పనులు అవుతున్నాయని తెలియజేశారు. రామభద్రపురం గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వర మాట్లాడుతూ ప్రస్తుతం పనులు చేపట్టిన కూలీలకు 120, 130 రూపాయల వస్తుందని అడుగ్గా రెండు పూటలా పనిచేయాలి, ఎంత పని చేస్తే దానికి తగ్గటక టెక్నికల్ అసిస్టెంట్లు కూలి చెల్లించడం జరుగుతుందన్నారు. గతంలో కూలీలకు ఉద్యోగస్తులు ఎంతో కొంత న్యాయం చేసే వారని ప్రస్తుతం పనులు పరివేక్షణకు ఎటీమ్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నాయని అందుకే అధికారులు కూలీలకు న్యాయం చేయలేకపోతున్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఆకుల సులోచన రాణి, ఎంపీడీవోరత్నం, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, వైద్యాధికారి దిలీప్ కుమార్, ఇన్‌చార్జ్ హౌసింగ్ ఏఈ వేణు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పరీక్ష నిర్వహణ

నెల్లిమర్ల,మార్చి 23 ప్రభాతవార్త :

మండలంలోని 32 కేంద్రాల్లో డ్వాక్రా మహిళలకు ఉల్లాస్ పరీక్షను అధికారులు ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షలకు 1830 మంది హాజరు కావలసి ఉండగా 1785 మంది పరీక్షలకు హాజరయ్యారు.పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో కె.రామకృష్ణరాజు, ఏపీఎం సురేష్, అంగన్వాడి సూపర్వైజర్లు ఆల్తి జ్యోతి, త్రినాధ పర్యవేక్షించారు.

# గోరిబుడ్డి కుటుంబానికి పరామర్శ

కంచిలి, మార్చి 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకుడు గోరిబుడ్డి మన్మధరావు చిన్నాన్న గోరుబుడ్డి లచ్చయ్య (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుడ్డెపు కామేష్‌రెడ్డి, పలువురు మండల నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు.

# కఠినత్వం కాదు మానవత్వం కూడా చూపిన పోలీసులు

కంచిలి, మార్చి 23 ప్రభాతవార్త



పోలీసు అంటే విధుల్లో కఠినంగా వ్యవహరించే వారని పలువురు అభిప్రాయం. కానీ తామేమి తక్కువ కాదని ఇల్లు కాలిన బాధితులకు మానవత్వంతో భారీ సహాయం అందజేస్తూ నిరూపించుకున్నారు సోంపేట సీఐ మంగరాజు, కంచిలి ఎస్సై పారినాయుడు. కంచిలి గ్రామం బల్యాపుట్టుగ కాలనీకి చెందిన రీనా బెహరా అద్దె ఇంట్లో నివశిస్తుంది. రెండు రోజులు కిందట జరిగిన అగ్నిప్రమాదంలో కట్టుబట్టలతో సహా సామాన్లు పూర్తిస్థాయిలో నష్టం జరిగి రోడ్డున పడ్డారు. విషయాన్ని తెలుసుకున్న సోంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంగరాజు బాధిత కుటుంబంలో ముగ్గురు బాలికలు ఉన్న విషయం తెలుసుకున్న ముగ్గురు బాలికలకు 13 జతలు చొప్పున నూతన వస్త్రాలు, మూడు బియ్యం బస్తాలు, కిరాణాసామాన్లు, కూరగాయలు అందజేశారు. అలాగే కంచిలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకలు జగదీష్ పట్నాయక్ 5000, బంగారు కురయ్య వెయ్యి రూపాయలు, కుర్రాయి బుడ్డు వెయ్యి రూపాయల నగదు సాయం చేశారు.

# ఉల్లాస్ పరీక్షకు విశేష స్పందన

కంచిలి, మార్చి 23 ప్రభాతవార్త



కంచిలి మండలంలో జరిగిన ఉల్లాస్ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఆదివారం మండలం సిర్తలి గ్రామ పాఠశాలలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి జాతీయ సార్వత్రిక విద్యాపీఠం (ఉల్లాస్) పథకం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చడమే ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అప్పల నరసమ్మ కూడా పాల్గొన్నారు.

# మహాప్రస్థానం వాహనం ఊసే లేదు

సీతంపేట, మార్చి 23 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏలో వృధాగా పడి ఉన్న అంబులెన్స్‌ను మరమ్మతులు చేసి మహాప్రస్థానం వాహనం తీర్చిదిద్ది వాటి సేవలను వినియోగంలోకి తీసుకు రావడానికి 7 నెలల క్రితం అధికారులు ప్రకటించినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదు. దీంతో అత్యవసర పరిస్థితిలో సాధారణ రోగులకు వినియోగించే అంబులెన్స్‌లోనే మహాప్రస్థాన సేవలను వినియోగించవల్సిన పరిస్థితి నెలకొంది. పాలకొండ నియోజకవర్గం పరిధిలో ఉన్న నాలుగు మండలాలకు చెందిన వారికి మహాప్రస్థానం వాహనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందినవారు పోస్టుమార్టం అనంతరం మృత దేహాలను తరలించడానికి మహాప్రస్థాన వాహనం లేక ప్రైవేటు వాహనాలు ఆటోలు వ్యానుల్లో మృతదేహాలను తరలించవల్సిన పరిస్థితి నెలకొంది. దీని వలన ఆర్థిక భారం అధికంగా ఉండడం వీటిని నివారించడానికి మహాప్రస్థానం ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. అంబులెన్స్ సిద్ధంగా ఉన్నప్పటికీ మహాప్రస్థానం వాహనం తీర్చిదిద్దడానికి అవసరమైన నిధులు సమకూర్చకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహాప్రస్థాన వాహన సేవలను వినియోగంలోకి తీసుకు రావడానికి అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# జిల్లా డిగ్రీ కళాశాలల యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా 'చాట్ల'

ఇచ్ఛాపురం, మార్చి 23 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీ పరిధిలో గల శ్రీకాకుళం జిల్లా డిగ్రీ కాలేజ్ యూనియన్ ఏకగ్రీవంగా ఎలక్షన్ జరిగింది. రాష్ట్ర పరిశీలకులుగా నరసింహారావు మరియు అభి బాష సమక్షంలో జిల్లా డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్‌గా పి.జైరామ్, గౌరవ అధ్యక్షులుగా జామి భీమశంకరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా చాట్ల తులసీదాస్‌రెడ్డి, కార్యదర్శిగా కోత మురళీధర్, ట్రెజరర్‌గా బి.చిట్టిబాబు, జాయింట్ సెక్రటరీగా దుర్గాప్రసాద్, డివిజన్ జాయింట్ సెక్రటరీగా పద్మ మరియు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. స్వర్ణభారతి విద్యాసంస్థలు చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరుకు సీపీఐ పోరాటం

సీతంపేట, మార్చి 23 ప్రభాతవార్త



అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరుకు సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 25న మన్యం జిల్లా కలెక్టర్ ఎదుట నిరుపేదల పక్షాన పోరాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగ మన్మధరావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేని యెడల సీపీఐ పోరాటం చేస్తూ పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేస్తూ ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్హులైన వారు ఇల్లు మంజూరుకు సీపీఐ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించుకోవడానికి పెద్ద ఎత్తున అర్హులైన వారు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా బాధ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొనడం జరుగుతుందన్నారు.

# ఐదున్నర దశాబ్దాల వయసులో ఉల్లాస్ పరీక్షలు

సీతంపేట, మార్చి 23 ప్రభాతవార్త



వృద్ధాప్య పెన్షన్ అందుకోవల్సిన వయసులో ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సీతంపేట మండలంలో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షల్ల 1734 మంది ఉల్లాస్ పరీక్షలకు హాజరయ్యారు. వీరి పరీక్షల నిర్వహణకు 69 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి ఎంపీడీఓ గీతాంజలి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ చేపట్టారు. మండలంలో 1760 మందికి గాను 2734 మంది అభ్యాసకులు హాజరయ్యారు. మొట్టమొదటిసారి ఉల్లాస పరీక్షలు రాయడం వలన చాలా మంది తడబడ్డారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.



**ఎమ్మెల్సీ నర్తు రామారావు చొరవతో కవిటిలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వరస్వామి దేవాలయానికి 10 లక్షల రూపాయలు టీటీడీ తరపున మంజూరైన సందర్భంగా వెంకటేశ్వరస్వామి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభాతవార్త-కవిటి**

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం

కొత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని కురిగాం గ్రామానికి చెందిన సీపాన సాయిరాజు మాస్టర్ ఇటీవల మృతి చెందారు. అయితే విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యావేత్త, ప్రస్తుత భారతీయ జనతాపార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గ్రామాన్ని సందర్శించి మృతుడు సాయిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకుని చింతిస్తూ ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడు సాయిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన సిరిపురం తేజేశ్వరరావు వెంట కొత్తూరు మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, కురిగాం ప్రెసిడెంట్ సీపాన అశోక్‌కుమార్, అందవరపు వెంకటరమణ, గిరి, లక్ష్మణరావు, బడియాల బాబూరావు, పైల భాస్కరరావు, సుజాతలతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యుల ఉల్లాస్ పరీక్షకు 1722 మంది హాజరు

రేగిడి, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలో 42 పాఠశాలల్లో నిరక్షరాస్యుల ఉల్లాస్ పరీక్షలకు 1830 మంది హాజరు కావల్సి ఉండగా 1722 మంది హాజరైనట్లు ఎంపీడీఓ శ్యామల కుమారి, రాజాం ఏరియా కోఆర్డినేటర్ అలుగోలు చిరంజీవి, ఆర్ ఏపిఎం బాసిన గోవిందరావు, మండల కోఆర్డినేటర్ సిహెచ్.పద్మలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సంకిలి, రేగిడి, ఆముదాలవలస, బూరాడ, లచ్చారాయపురం తదితర పాఠశాలలో జరుగుతున్న ఉల్లాస్ పరీక్షలను పరిశీలించారు. ఈ ఉల్లాస్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వాలు నిరక్షరాస్యులను గుర్తించి, గ్రామ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ పరీక్షలో ఎంత మంది ఉత్తీర్ణత సాధిస్తే గ్రేడింగ్ విధానం ఏర్పాటు చేస్తామన్నారు.

# యువ గేమర్లకు సువర్ణావకాశం

ఎచ్చెర్ల, మార్చి 23 ప్రభాతవార్త

యువ గేమర్లకు ఇది గోల్డెన్ ఛాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్‌పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. తన సీజీఓకి రూ.10లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు.

# ఈవి వాహనాలు ఎంపిక

టెక్కలి, మార్చి 23 ప్రభాతవార్త

పర్వత ప్రాంతాల్లో జీవించేవారి కోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవిలు) ప్రసిద్ధి చెందిన ఎంపికగా మారుతున్నాయని, వాటి వినూత్నమైన ఫీచర్లు, పర్యావరణానుకూలమైన డిజైన్‌లు సవాలుతో కూడిన భూభాగాల్లో వాటిని సాఫీ, మరింత ఆనందకరమైన రైడ్‌గా చేసాయని, పర్వత ప్రాంతాల్లో జీవిస్తూ, ప్రయాణించేటప్పుడు ఈవిని డ్రైవ్ చేయడానికి 5 గొప్ప కారణాలు ఇవ్వబడ్డాయని ఎంజి మోటార్స్ ప్రతినిధి తెలిపారు.

# పలాసలో గంజాయి పట్టివేత

నందిగాం, మార్చి 23 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పలాసలో ఒడిశాకు చెందిన ఇద్దరు గంజాయి ముఠా సభ్యులను కాశీబుగ్గ పోలీసులు అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వెంకట అప్పారావు మీడియాకు తెలిపారు. వ్యసనాలకు బానిసై ఐపిఎల్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన జుల్షన్ ఆనంద్, తన స్నేహితుడైన మోజెస్‌కుమార్ పానీతో కలిసి ఒడిశా రాష్ట్రం ఉదయగిరి నుంచి 7.8 కిలోల గంజాయి బ్యాగులను పలాస రైల్వే స్టేషన్ నుంచి చెన్నై వెళ్లేందుకు అక్రమంగా రవాణా చేస్తుండగా రైల్వేస్టేషన్ రోడ్డులో కాశీబుగ్గ పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. నిందితులపై ఎన్‌డిపీఎస్ యాక్ట్ కింద అరెస్ట్ చేశారన్నారు. నిందితుల నుంచి 7.8 కిలోల గంజాయి సీజ్ చేసి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కాశీబగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు వెల్లడించారు.

# రక్తదానంతో అతడు చిరంజీవి




సోంపేట, మార్చి 23 ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితుల్లో 20వ సారి రక్తదానం చేసిన మన హృదయం ఫౌండేషన్ సభ్యుడు, బారువ గ్రామానికి చెందిన గుప్పు చిరంజీవికి పలువురు అభినందించారు. మెరైన్ పోలీసులు ఆధ్వర్యంలో బారువలో శనివారం నిర్వహించిన శిబిరంలో చిరంజీవి రక్తదానం చేశారు. మన హృదయం ఫౌండేషన్, మెరైన్ సీఐ రమేష్ అభినందించారు.

# శత శాతం ఇంటి పన్నులు వసూలు చేయవల్సిందే



**-డిఎల్‌పీఓ రాంప్రసాదరావు**

వీరఘట్టం, మార్చి 23 ప్రభాతవార్త

పాలకొండ డివిజన్‌లో బకాయిలు ఉన్న ఇంటి పన్నులు శతశాతం మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయవల్సిందేనని పాలకొండ డివిజనల్ పంచాయతీ అధికారి జె.రాంప్రసాదరావు అన్నారు. ఆదివారం స్థానిక మేజర్ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. డివిజన్‌లో సుమారు ఒక కోటి 75 లక్షల రూపాయలు ఇంటి పన్ను బకాయిలు ఉన్నాయని, అయితే ఇంత వరకు సుమారు ఒక కోటి 45లక్షల రూపాయల వరకు వసూలు అయినట్లు ఆయన తెలిపారు. అలాగే వీరఘట్టం మేజర్ పంచాయతీకి సంబంధించి 42 లక్షలు వసూలు కావల్సి ఉండగా నేటి వరకు 27లక్షలు రూపాయలు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన మొత్తం ఈ నెలాఖరు నాటికి తప్పనిసరిగా వసూలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈయనతో పాటు ఈఓపిఆర్‌డి రమణమూర్తినాయుడు, పంచాయతీ ఈఓ బి.కోటేశ్వరరావులు ఉన్నారు.

# వయోజనుల పరీక్షకు 1310 మంది హాజరు

వీరఘట్టం, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ వయోజన అభ్యాసకుల పరీక్షకు 1310 మంది హాజరైనట్లు వెలుగు ఏపీఎం కె.రాము విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం మండలంలో 49 పరీక్ష కేంద్రాలలో 1310 మంది వయోజనులు పరీక్షలు రాయడం జరిగిందన్నారు. వీటిని వయోజన విద్య నిర్వాహణలో పరీక్షలు జరగగా ఈ పరీక్షలకు అంగన్వాడీ సిబ్బంది ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు.



శ్రీకాకుళం వార్త



# వైకాపా కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**-వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ**

ఆముదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త



వైకాపా కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం వైకాపా కార్యాలయంలో నియోజకవర్గం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క వైకాపా కార్యకర్తకు అన్యాయం జరిగితే కార్యకర్తలందరూ ఒక తాటిపై ఉండి పోరాటం చేయవల్సిన అవసరం ఉందన్నారు. ఏ గ్రామంలోనైనా వైకాపా కార్యకర్తకు అన్యాయం జరిగిన రాబోయే వైకాపా ప్రభుత్వంలో వడ్డీతో సహా చెల్లిస్తామని వైకాపా కార్యకర్తలందరికీ హామీ ఇస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం 350 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేని నిస్సహ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. వైకాపా కార్యకర్తలు సైనికుల్లా పని చేసే టీడీపీ చేస్తున్న ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లవల్సిన బాధ్యత ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇసుక మాఫియా, భూదందాలు, సెటిల్‌మెంట్లు, వైకాపా సానుభూతిపరులను ఉద్యోగాల నుంచి తీసివేయడమే ఎమ్మెల్యే పని తప్ప మరొక ధ్యాస లేదని మండిపడ్డారు. నా అర్హత గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గతంలో మీ మామ పేరు చెప్పుకుని గ్రామాల్లో తిరిగిన సంగతి గుర్తు లేదా అన్నారు. మీ గ్రామంలో కనీసం సర్పంచ్ కూడా గెలవలేకపోయిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఏ ఒక్క వైకాపా కార్యకర్తకు అన్యాయం జరిగినా రానున్న ప్రభుత్వంలో ఆ నాయకులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రానున్నది వైకాపా రోజులని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అజంతా కుమారి, పద్మజ, సురవరపు నాగేశ్వరరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, కూటికుప్పల సన్యాసిరావు, మామిడి శ్రీనివాసరావు, రమేష్, ఖండాపు గోవిందరావు, దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రాజు, చింతాడ వెంకటరమణ, నియోజకవర్గం కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత శాతం పెంచేందుకు ఉల్లాస్

ఆముదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త



అక్షరాస్యత శాతం మెరుగుపరిచేందుకు ఉల్లాస్-నవభారత్ సాక్షరతా కార్యక్రమం దోహదపడుతుందని ఏపీఎం నారాయణరావు తెలిపారు. ఆముదాలవలస మండలంలో ఉల్లాస్ -నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాల్లో ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రాలను వంజంగి, వంజంగిపేట గ్రామాల్లో పరిశీలించారు. చదువు నేర్చుకున్న 552 మంది మహిళలకు గ్రామ పంచాయతీల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో పరీక్ష (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ - ఎఫ్‌ఎల్‌ఎన్‌ఎటి) నిర్వహించినట్లు ఏపీఎం తెలిపారు. ఇన్విజిలేటర్లుగా విఓఏలు, వాలంటీర్ టీచర్లును, వాల్యుయేటర్లుగా, పర్యవేక్షకులుగా కమ్యూనిటీ కోఆర్డినేటర్లును నియమించడం జరిగిందన్నారు.

# విప్లవ సూరీడు మామిడి అప్పలసూరి జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ

నరసన్నపేట, మార్చి 23 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో విప్లవ సూరీడు మామిడి అప్పలసూరి వర్థంతి సందర్భంగా ప్రముఖ కవి అట్టాడ అప్పలనాయుడు రచించిన మండే సూర్యుడు మామిడి అప్పలసూరి జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణను పీపుల్‌స్టార్, ప్రముఖ సినీ నటులు దర్శకులు ఆర్.నారాయణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాజీ ఉపముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. విప్లవ యోధుడు, బడుగు, బలహీన వర్గాల, రైతు కార్మిక సంఘాల అభ్యున్నతికి సాయుధ పోరాటంతో భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిన అప్పలసూరి, తన ఐదు పదుల జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని వక్తలు కొనియాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మైదాన ప్రాంతంలో ఉద్యమాలు సలిపి జైలు జీవితాన్ని గడిపినా ప్రభుత్వాలు భూస్వాములకు వ్యతిరేకంగా తన పోరాట పటిమను చాటి చెప్పిన అప్పలసూరి జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని, నేడు మోడీ సామ్రాజ్యవాద విధానాన్ని అవలంభిస్తూ గిరిజన ప్రజలపై దామన కాండను ప్రదర్శిస్తున్నారని దానికి వ్యతిరేకంగా కమ్యూనిస్తు పార్టీలను పోరాటం చేయాలని ఈ సందర్భంగా కమ్యూనిస్తు పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి అప్పలసూరి కుటుంబ సభ్యులు, సీపీఐ, సీపీఎం ఎంఎల్ నాయకులు, ప్రముఖ న్యాయవాదులు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశ నాయకుల విగ్రహాలు ఆవిష్కరణ

జలుమూరు, మార్చి 23 ప్రభాతవార్త



జలుమూరు ప్రాథమిక పాఠశాలలో దాతలు సహకారంతో పలువురి దేశ నాయకుల విగ్రహాలను ఎమ్మెల్యే రమణమూర్తి, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి.రఘువర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య కలిసి ఆవిష్కరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దేశం గురించి తన ప్రాణమును చూడకుండా త్యాగం చేసిన వీర నాయకులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి సహజధర్మం అని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించినట్లు మండల విద్యాశాఖాధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్‌నాయుడు, ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎంఈఓ 2 ఎంవిఆర్‌ఎస్ ప్రసాదరావు, సర్పంచ్‌లు పంచరెడ్డి రామచంద్రరావు, దుంగస్వామిబాబు, బగ్గు గోవిందరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకు... తాము సైతం...

**-వంతెనపై చెత్తను తొలగించిన యువత**

వీరఘట్టం, మార్చి 23 ప్రభాతవార్త



ఎవరో వస్తారు... ఏదో చేస్తారు ముందుకు వచ్చి తాము సైతం అంటూ... పార పట్టుకుని ఒట్టిగడ్డ వంతెనపై పేరుకు పోయిన చెత్తను తొలగించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మండల కేంద్రంలోని ముచ్చర్ల వీధికి చెందిన యువత గత కొన్నేళ్లుగా వీరఘట్టం ఒట్టిగెడ్డ వంతెనపై చెత్తను తొలగించాలని పలుమార్లు పలు పత్రికల్లో ఘోషించినా అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. అయితే పేరుకుపోయిన ఈ చెత్త వలన వంతెన మీదుగా వాహనాలు వెళ్తుంటే పెద్ద ఎత్తున దుమ్ము దూళి చెలరేగి కళ్లల్లో పడడంతో వాహన చోదకులు ఎన్నో ప్రమాదాలకు గురైన సంఘటనలు లేకపోలేదు. అంతే కాకుండా ఇదే త్రోవన రెండు హైస్కూళ్లకు, తహశీల్దార్, వెలుగు, ఉపాధి, ఎంపీడీఓ, మండల విద్యాశాఖ, విద్యుత్‌శాఖ, గృహనిర్మాణశాఖ కార్యాలయాలకు వెళ్లాలి. దీని కారణంగా విద్యార్థులు, అధికారులు, ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని గుర్తించి యువత ముందుకు వచ్చి ఒట్టిగెడ్డ వంతెనపై భారీ ఎత్తున పేరుకుపోయిన చెత్తను తొలగించి ఇటు పాదచారులకు, అటు వాహన చోదకులకు ఎంతో మేలు చేకూర్చినట్లయ్యింది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతను ఎస్ఐ జి.కళాధర్, ఎంపీడీఓ బి.వెంకటరమణ, వీరఘట్టం ప్రజలు పెద్దఎత్తున యువతను అభినందనలతో ముంచెత్తారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చి తమ సేవా నిరతిని నిరూపించుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

